ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం★★

Regd. A-389.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ లో అం: ఎరికు కాలం అం: 18	4-00
కంటాక్ట్ 100 అం: 12 నెలలకు	„ 3-00
కంపెనీలు బెండిక్సు, కొత్త వోటమలు	„ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	„ 4-00

110741

సంపుటి 4 : సంచిక 7 * సికిందరాబాద్ 8-10-1963 మంగళవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

సంయుక్త సంప్రదింపులు, నిర్బంధ మధ్యవర్తిత్వానికి యంత్రాంగం

సిబ్బంది సమస్యల పరిష్కార మార్గంపై ప్రభుత్వనిర్ణయం

వివరాలు రూపొందించడానికి చర్చలకు రావలసినదిగా సంఘాలకు ఆహ్వానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (పి.టి.ఐ)

ఉద్యోగుల ఇబ్బందుల పరిష్కారానికి సంయుక్త సంప్రతింపులు, నిర్బంధ మధ్యవర్తిత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్న తమ నిర్ణయాన్ని ప్రభుత్వం నేడు ప్రకటించినది.

ఉద్యోగులతో సామరస్యపూర్వకమైనది బ్రిటన్ లోని విటీ కౌన్సిళ్ళ మాదిరిగా రూపొందించబడుతుంది

పానింగ్, వర్కింగ్ కాలు రెండూ నిర్వహిస్తున్న శ్రీ గుల్జారీలాల్ నందా చేత తుది మెరుగులు దిద్దబడిన ఈ పథకం ప్రభుత్వ సిబ్బంది సమస్యలను వివరించడానికి రెండవ వేతనాల కమిషన్ చేసిన తొలి సిఫార్సులకు అనుగుణంగా ఉన్నది.

ఈ పథకాన్ని గుర్తించబడిన సిబ్బంది సంఘాలకు పంపారు. వివరాలు రూపొందించడానికి సంప్రదింపులకై కావలసిన దిగా వారిని ఆహ్వానించారు.

కాశ్మీర్ లో నాయకుని ఎన్నికపై చర్చలు తిరిగి వాయిదా

శ్రీనగర్ అక్టోబర్ 7 (పి టి ఐ)

షేక్ అబ్దుల్లా ఎడిపనల్ కాన్ఫరెన్సు నూతన నాయకుని ఎన్నికవిషయంపై వర్కింగ్ కమిటీ నేడు కూడా ఒక నిర్ణయానికి రాలేకపోయింది.

అధ్యక్షుడు బక్షీగులామ్ మహమ్మద్ సభకుండి వెళ్ళిపోవడంతో నేటి ఉదయం సమావేశం విఫలమైనది.

ఈ సమావేశం నేటి పాయంత్రం చర్చలు పునః ప్రారంభించవలసి ఉన్నదిగాని బక్షీగులామ్ మహమ్మద్ ఆరోగ్యం బాగా లేకపోవడంవల్ల రేపు ఉదయానికి సమావేశం వాయిదా పడినది.

కాని నాయకునిగా శ్రీ జి. యం. సాదిక్ పేరును నేటి ఉదయం సమావేశంలో బక్షీగులామ్ మహమ్మద్ సూచించినట్లు తెలుస్తున్నది.

శ్రీ సాదిక్ కు వ్యతిరేకంగా ఎన్నుకోవాలని బక్షీగులామ్ మహమ్మద్ తిరిగి సూచించగా, ప్రజాస్వామిక పద్ధతిలో మారిన నాయకుని లేజిస్లేచరీ పార్టీ ఎన్నుకోవాలని పార్టీ ప్రధాన కార్యదర్శి బక్షీఅబ్దుల్ రషీద్, ఆయన మద్దతు యాయులు పట్టుబట్టారని యు.ఎన్.ఐ విశేషకు వ్రాస్తున్నారు.

లేజిస్లేచరీ పార్టీ సమావేశంకూడా జరుగుతూనే ఉంది. అనగా ఈ సమావేశం నేటి రాత్రి జరగవలసి ఉన్నది

శ్రీయుతులు సాదిక్, రషీద్ ఉభయులూ బక్షీగులామ్ మహమ్మద్ తో వేరు విడివిడిగా చర్చలు జరిపారు.

కామారెడ్డిలో 60 సంచుల ఎరువుల చోరి

నిజామాబాదు, అక్టోబర్ 7 (స్వ వి)

కామారెడ్డిలోవున్న, నిజామాబాదు జిల్లా మార్కెటింగ్ సొసైటీ ఎరువుల గోదాములనుండి 60 బస్తాల ఎరువుల చోరి అయినట్టు తెలియ వచ్చింది. స్థానిక పోలీసుస్టేషనుకు రిపోర్టు చేయుగా పోలీసు విచారణ ప్రారంభించారు.

పోస్టుగ్రాడ్యుయేట్ స్కాలర్ షిప్పులు

ఏటా పదిమందికి మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 7

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు అభ్యసించే నిమిత్తం సంవత్సరానికి పదిమందికి స్కాలర్ షిప్పులు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి వర్గం నేడు నిర్ణయించింది.

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేడు ఇక్కడ జరిగినది.

వైద్యం, ఇంజనీరింగ్, పశువైద్యం వ్యవసాయశాస్త్రం, గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం, స్టాటిస్టిక్స్, ఆర్ట్ సబ్జక్టులలో డిప్లోమా యిలా పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సు చదవడానికి వీరికి స్కాలర్ షిప్పులు ఇస్తారు ఒక్కొక్క సబ్జక్టులో ఒక్కొక్కరికి మాత్రమే స్కాలర్ షిప్ ఇవ్వడం జరుగుతుంది. నెలకు రు. 300 లు చొప్పున పది నెలల పాటు ఈ స్కాలర్ షిప్ లభిస్తుంది.

రాష్ట్రంలో ఈ సబ్జక్టులను అభ్యసించడానికి సౌకర్యాలు లేనప్పుడు ఇతర భారత ప్రాముఖ్యంగల సంస్థలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు చదవడానికి మాత్రమే ఈ స్కాలర్ షిప్పులు ఇస్తారు.

ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్, విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టర్, సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్, ఆ సాంకేతికశాఖ అధికారులతో కూడిన కమిటీ స్కాలర్ షిప్ పొందనర్హత కలిగిన అభ్యర్థులను నిర్ణయిస్తుంది.

ఎగ్జిబిషన్ సొసైటికి కొలుకు భూమి

మొత్తమ్ము బాహిరోడ్డు ప్రక్కన ఉన్న 28 ఎకరాలమేరకు సంవత్సరానికి రు 5 లక్షల చొప్పున ఎగ్జిబిషన్ సొసైటికి పరేళ్ళకు కొలుకు కివ్వడానికి మంత్రివర్గం నిర్ణయించినది.

ప్రతి సంవత్సరమూ జరిగేదానికి ఈ సొసైటీ అఖిల భారత పారిశ్రామిక

హైదరాబాదులో తుపాను ఫలితంగా 400 మంది మృతి

బాపింగ్‌టన్, అక్టోబర్ 7

హైతీ దేశ మధ్యభాగంలో తీవ్రమైన తుపానుగా ఏర్పడింది. 400 మంది మరణించినట్లు హైతీయన్ రాయబార కార్యాలయం నిన్న శనివారం తెలియజేసినది.

సెన్సార్ ప్రకటన పట్ల ఢిల్లీ సంతృప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (పి టి. ఐ.)

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించ వలసిందిగా చైనా వారు తిరిగి విజ్ఞప్తి చేయ వలసిందని కొలంబో రాజ్యాలను బానర్ కోరినట్టుగానే ఆయన గత వారం చేసిన ప్రకటనకుబట్టి అధికార వర్గాలు విశ్వసిస్తున్నట్టు తెలుస్తున్నది.

గత వారం పశ్చిమ శాఖ లేఖరుల గోష్ఠిలో బానర్ ప్రకటన పూర్తి పాఠాన్ని పరిశీలించిన అనంతరం అధికార వర్గాలలో ఈ విశ్వాసం నెలకొన్నట్టు తెలుస్తున్నది

భారత-చైనా వివాద పరిష్కారానికి సంబంధించి కొలంబో రాజ్యాలు చేసిన ప్రతిపాదనలను చైనా తిరస్కరించడంపట్ల తమ అభిప్రాయం పరిమితి ఆగోష్ఠిలో ఒక విలేఖరి బానర్ నడిగించినట్టు ఇక్కడకు అందిన ప్రకటన పూర్తి పాఠంవల్ల తెలుస్తున్నది.

బానర్ తమ సమాధానంలో ఇలా పేర్కొన్నారు; "ఇరు దేశాల మధ్య పారస్పర్య పాధనకూ, కొలంబో ప్రతిపాదనల అమలుకూ కొలంబో మహా నగర రాజ్యాలు మరింత కృషిచేయాలని నా అభిప్రాయం.

అంత్యక్రియలకు సైతం అవరోధం కల్పించిన చైనా వైఖరి గర్హనీయం

న్యూఢిల్లీ అక్టోబరు, 7 పి.టి ఐ.)

మాతృభూమి రక్షణలో కన్నుమూసిన భారత సైనికుల భౌతిక కాయాలకు అంత్యక్రియలు జరపడానికి కూడా వీలులేకుండా చైనీయులు కావాలని ఆటంకం కలిపించారని విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నారు.

లద్దాఖ్ లోని నైస్సైనిక మండలంలో పడిఉన్న భారత సైనికుల భౌతిక కాయాలకు చైనా సరిహద్దు సైనికులే దహన సంస్కారాలు జరిపారని మొన్న పీకింగ్ రేడియో ప్రకటించడంతో ఈ విషయం మన్నట్టమైనదని ఆయన అన్నారు

మతాచారాలకు అనుగుణంగా అంత్యక్రియలు జరపేనిమిత్తం భారత సిబ్బందిని పంపడానికి అనుమతి కోరుచూ ఇండియా ప్రాసిన లేఖ ముట్టిన తరువాతనే చైనా సైనికులు చావన సంస్కారాలు జరిపి ఉంటారని ఆయన అన్నారు.

ఇది ఇలా ఉండగా భారత సైనికుల భౌతిక కాయాలను పేకరించి, అంత్యక్రియలుజరిపే విషయంపై చైనా ప్రభుత్వం లోగడ కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు ప్రకటించడం గర్హనీయమని చైనా రాయబార కార్యాలయానికి ఈనెల 5 వ తేదీన అందజేసిన లేఖలో ఇండియా పేర్కొన్నది. ఈ మెమొరాండాన్ని నేడు ఇక్కడ విడుదల చేసారు.

చైనా ప్రభుత్వానికి విజ్ఞాపనే లేదని రుజువుపరచడానికి ఇంతకంటె స్పష్టమైన నిదర్శన ఏమీ అవసరం లేదనీ, ఇది గర్హనీయమేకాక మరో కటి లేదనీ ఇండియా తన మెమొరండమ్‌లో పేర్కొన్నది.

రెండు వర్గాల మధ్య ఘర్షణలో ఆరుగురికి తీవ్ర గాయాలు

రాజ్‌కోట్, అక్టోబర్ 7 (యు ఎన్ ఐ)

జూనాగఢ్ జిల్లాలో వెరావల్ లో రెండు వర్గాల వారు నిన్న ఘర్షణపడ్డ ఫలితంగా ఆరుగురు తీవ్రగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు. దుకాణాదారులు, శరణార్థుల మధ్య ఈ ఘర్షణ జరిగినది.

మెయిల్, గూడ్స్ ట్రైయిన్ తో ఢీకొని 28 మందికి గాయాలు

దక్షిణ రైల్వే కాట్పాడి-అర్కోణం సెక్షన్ లో దుస్సంఘటన

మదరాసు అక్టోబర్ 7

నేటి ఉదయం 4 గంటల 25 నిమిషాలకు, దక్షిణ రైల్వే కాట్పాడి-అర్కోణం సెక్షనులో చిత్తేరి స్టేషన్ యార్డుపద్ద గీలచి ఉన్న గూడ్సు ట్రైయిన్ వెనుక భాగానికి వెంగుళూరు-మదరాసు మెయిల్ డీకొనగా జరిగిన ప్రమాదంలో 28 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు.

గూడ్స్ ట్రైయిన్ బ్రేక్ వాన్ లో ఉన్న గార్డుకు మాత్రం తీవ్రమైన గాయాలు తగిలాయి. గార్డును వెలంబూరు రైల్వే ఆస్పత్రిలో చేర్చారు.

ప్రమాదం వార్త అందిన వెంటనే అర్కోణం నుండి రైల్వే డాక్టర్లు వచ్చి గాయపడిన వారికి చికిత్స చేసారు. ఈ ప్రమాదం కారణంగా వెంగుళూరు-మదరాసు మెయిల్ పాలుగు గంటలసేపు నిలిచి పోవలసి వచ్చింది. సమాచారం అందిన వెంటనే సీనియర్ రైల్వే ఉద్యోగులు ప్రమాద స్థలానికి బయలుదేరి వెళ్ళారు.

తెలంగాణా ఎయిడెడ్ స్కూళ్లకు ఆంధ్ర గ్రాంట్ల నిబంధనల వర్తింపు

టీచర్లగిల్ కార్యదర్శి హర్షం

హైదరాబాదు, అక్టోబర్ 7 (ఎ ఎస్.ఎస్)

ఆంధ్రప్రాంతంలో అమలులో ఉన్న నవోయక గ్రాంట్లు ఇచ్చే నిబంధనలను గత ఏప్రిల్ 1 వ తేదీ నుండి తెలంగాణా ప్రాంతంలోని యిడెడ్ స్కూళ్లకు వర్తింపచేసినందుకు తెలంగాణా ఎయిడెడ్ ప్రైవేటు టీచర్ల గిల్డ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కా రాయణ మూర్తి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నేడు ఒక ప్రకటనచేసారు.

వనపర్తి వద్ద గూడ్సు బండి పట్టాలు తప్పిన సంఘటనలు

హైదరాబాద్, అక్టోబర్ 7 పి టి ఐ

సికింద్రాబాద్-డ్రోణాచలం మీటర్ గేజ్ సెక్షన్ లోని కురుమూర్తి - వనపర్తి రోడ్ స్టేషన్లమధ్య నేటిఉదయం గూడ్సు బండి 18 వ్యాగన్లు పట్టాలు తప్పాయి తత్ఫలితంగా రైళ్ళ సరాసరి రాకపోకలకు అంతరాయం ఏర్పడినది.

రైళ్ళ సరాసరి రాకపోకలకు కలిగిన అంతరాయం సుమారు 24 గంటలు ఉంటుందని సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ ప్రధాన కార్యాలయం వారు నేడు ప్రకటించారు. ప్రమాద స్థలంవద్ద ప్రయాణికులను అవతలకు, ఈవతలకూ చేర్చడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఈ సంఘటనలో ఎవరూ గాయపడ లేదని అధికారులు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సత్యేక రైలులో సీనియర్ అధికారులు, సిబ్బంది ప్రమాద స్థలానికి చేరారు.

బస్సు ఏటిలో పడి ఐదుగురి మరణం: 40 మందికి గాయాలు

వంగ్లి (మహారాష్ట్ర), అక్టోబర్ 7 (పిటిఐ)

రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు ఇక్కడకు 18 మైళ్ళ దూరాన ఏటిలోపడిన ఫలితంగా ఐదుగురు ప్రయాణికులు మరణించారు 41 మంది గాయపడారు ఈ బస్సులో మొత్తం 59 మంది ప్రయాణం చేస్తున్నారు.

గవర్నర్ల వార్షిక సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

గవర్నర్ల వార్షిక సమావేశం 1963 అక్టోబరు 31, నవంబరు 1 తేదీలలో రాష్ట్రపతి భవనంలో జరుగుతుంది.

కాన్పూర్ లో పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా నిరవధికంగా కోత

కాన్పూర్, అక్టోబర్ 7 (పి టి ఐ.)

కాన్పూర్ లోని అన్ని బట్టల మిల్లులకు, ఇతర పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరాను నిరవధికంగా నిలిపి వేశారు

అదే సమయంలో నగరములోనిపాలిటీ నగరంలో నీటిసరఫరా కూడా పరిమితంగా జరుగుతుందని ప్రకటించినది

ఈ కోతలు పది రోజుల వరకు అమలులో ఉండవచ్చునని తెలుస్తున్నది.

తత్ఫలితంగా ఆకస్మాత్తుగా విద్యుచ్ఛక్తి సరఫరా ఆపివేసినందువల్ల కలిగే ఇబ్బందులను ప్రధాని, కేంద్ర హోమ్ మంత్రి అర్థిక మంత్రి దృష్టికి తెస్తూ ఉత్తర ప్రాంత ఉత్పత్తిదారుల సంఘం లేఖ వ్రాసింది ఈ కోతవల్ల 50 వేల మంది కార్మికులకు పని ఉండదు కొన్ని లక్షలు విలువచేసే ఉత్పత్తి దెబ్బ తింటుంది

గంగానదిలో నీటిమట్టం కూడా పడిపోయినందున ఈ కోత అవసరమైనదని తెలుస్తున్నది.

సరిహద్దు ప్రాంతాలలో పట్నాయక్ పర్యటన

తేజ్‌పూర్, అక్టోబర్ 7 (పి.టి ఐ)

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద్ పట్నాయక్ గత శని వారంనాడు ఇక్కడికివచ్చి నేపాలు సరిహద్దు ప్రాంతాలను సందర్శించి సరిహద్దు భద్రతాదిశాఖలతో ఆ ప్రాంతం భద్రత సమస్యలను చర్చించారు.

అణ్వస్త్ర పరీక్ష నిషేధ ఒడంబడికకు తెన్నెడీ ధ్రువీకరణ

వాషింగ్‌టన్, అక్టోబర్ 7 (రాయిటర్)

పరిమిత అణ్వస్త్ర పరీక్ష నిషేధ ఒడంబడికను పెసిడెంట్ కెన్నెడీ నేడు ధ్రువపరిచారు. ఆ సందర్భంలో ప్రపంచమంతా అణుయుగపు ప్రారంభంగా ఇది నిలవనీ, ఇది కొత్తగా హెచ్చరించనీ అన్నారు.

తలనొప్పి, కండ్ల మంటలు
కళ్లలో నీళ్లు కారడం, ఎరుపుదనం
చూపు సరిగా లేకపోవడం వంటి బాటిల్ల
బాధ పడుతున్నారా
కళ్లు పరీక్ష చేయబడి సరైన కంటి అద్దాలు
ఇవ్వబడును స్పెషలిస్టుచే కండ్ల
పరీక్ష చేయబడును.
దస్తూరి అండ్ సన్స్
ఆప్టికల్ మిక్ రిఫ్రాక్షన్ క్లినిక్
రోషనీదేవిరోడ్
జాక్ మహాల్ హోటల్ ప్రక్కన
సికింద్రాబాద్
సలహా వేళలు:
10 నుంచి 2
5 నుంచి 8
ఫోన్
72186

ప్లానింగ్ కమిషన్ లో శుష్క యంత్రాంగంపై నెహ్రూ విమర్శ

సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగం

న్యూఢిల్లీ అక్టోబర్ 7 (పి.టి.ఐ.)

విజ్ఞాన శాస్త్ర సంస్థలలో సృజనాత్మక దృక్పథం అవసరమని, ప్రభుత్వ యంత్రాంగంలో సర్వసాధారణమైపోయిన జడత్వాన్ని పృషించే ధోరణులకు లోనుకాకుండా ఉండాలని ప్రధాని నెహ్రూ నేడు జాతీయ పరిశోధనా సంస్థ తదితర విజ్ఞాన శాస్త్ర సంస్థలను హెచ్చరించారు.

సయన్సు సీనియారిటీ మొదలైన పదజాలపట్టుకు ప్రత్యామ్నాయ పదాలను కనుగొనవలసిన అవసరం ఉన్నదని ప్రధాని అన్నారు.

"ఇండియన్ సైన్స్ కాంగ్రెస్" పదిహేనవ జాతీయోత్సవాన్ని ప్రారంభిస్తూ ప్రధాని పై విధంగా అన్నారు.

ప్లానింగ్ కమిషన్ పై ప్రధాని విమర్శ

ప్రభుత్వంలో ఉంటే దాదాపు అన్ని శాఖలతోను ప్లానింగ్ కమిషన్ ఒక "జారీ సంస్థ"గా తయారై పోయినదని, అందులోని ఒకశాఖ మరోశాఖకు కాగితాలు పంపుతూ ఉండడం తోటే సరిపోతున్నదని, నడిపనపనికి మళ్ళీమళ్ళీ చేయడం జరుగుతున్నదని ప్రధాని అన్నారు.

అధికశాఖాన్ని వ్యయంగానే భరించి బొగ్గుకోసం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించు కోవడానికి ఇండియా నిశ్చయించుకున్నదని ఆయన అన్నారు.

విజ్ఞాన శాస్త్ర పరిశోధనా సంస్థల గురించి ప్రసంగిస్తూ ప్రధాని ప్లానింగ్ కమిషన్ పని చేస్తున్న తీరును విమర్శించారు. ప్రభుత్వంలో లాగానే ప్లానింగ్ కమిషన్ లో కూడా సెక్రటరీలు, అండర్ సెక్రటరీలు డైరెక్టర్లు ఇంకా ఎవరెవరో బోలెడుమంది అధికారులతో ఒక పెద్ద యంత్రాంగ మొకటి తయారై పోయిందనీ, అయితే దాంతోనే ఆ భవనాన్ని చూడవలసిన పరిస్థితి వారికి కలుగుతుందని ప్రధాని అన్నారు. దేశ ఆర్థిక సమస్యలపై ఆలోచించి ప్రభుత్వానికి సలహాలు చెప్పే సంస్థ ఇంత పెద్ద భారీ సంస్థగా తయారు

(మిగతా 3వ పేజీలో)

"అమెరికా ఆయుధాలు అవసరం తీరగానే తిరిగి ఇవ్వాలి"

ఇండియాతో ఒప్పందంపై జేమ్స్ గ్రాంట్ వ్యాఖ్య

వాషింగ్టన్, అక్టోబరు 7 (రాయిటర్)

చైనా వారు స్వాతంత్ర్యరేకంగా ఉపయోగించడంకోసం ఇండియాకు సరఫరా చేసిన అమెరికా ఆయుధాలు అవసరం తీరగానే అమెరికాకు తిరిగి పంపించవలసి ఉన్నదని అమెరికా విదేశాంగశాఖ డిప్యూటీ సహాయమంత్రి జేమ్స్ గ్రాంట్ అన్నారు.

అమెరికా ఇచ్చిన ఆయుధాలను ఇండియా శాంతి విషయంలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా ఉపయోగించ ప్రమాదాన్ని గూర్చి కాంగ్రెసు సభ్యులు అడిగిన ప్రశ్నకు విజ్ఞతపూర్వకంగా సమాధానం చెబుతూ ఆయన పై విధంగా సమాధానం చెప్పారు.

ఆయుధాల సరఫరా విషయమై జరిగిన ఒప్పందంలో ఈ అంశం కూడా పొందుపరచి ఉన్నదనే కాని కాని స్తున్నానని ఆయన అన్నారు.

వి. యస్. పి. పేకార్ జంకా ఇలా తెలుపుతున్నారు:

ఇండియాతో ఒప్పందం కుదుర్చుకోవాలన్న అభిప్రాయం చైనా కు లేదని, పరిహారం విషయంపై పరిష్కారమే మార్గం కుదిరితే ఇండియా చైనాలమధ్య తీవ్ర కలహాలు కొనసాగుతూ ఉన్నంత వరకు ఇప్పుడేగాక పొరుగువారి ప్రమాదం తప్పదని జేమ్స్ గ్రాంట్ అన్నారు.

"గుజరాత్ పరిపాలనా నిర్వహణపై ఈనెల 10న సమాలోచనలు

అహమదాబాదు, అక్టోబర్ 7

గుజరాత్ మంత్రివర్గ సభ్యులు, పి.సి.సి కార్యనిర్వాహక వర్గ సభ్యులు ఈనెల 10న సంయుక్త సమావేశంజరుపనున్నట్లు తెలుస్తున్నది. గుజరాత్ రాష్ట్ర పరిపాలనా నిర్వహణనుగురించి వారు ఆ సమావేశంలో చర్చిస్తారు.

పాకిస్తాన్ రష్యా వైమానిక ఒప్పందం

కరాచీ అక్టోబర్ 7 (పి.టి.ఐ)

పాకిస్తాన్, రష్యా నేడు ఒక వైమానిక ఒప్పందంపై సంతకాలు చేశాయి.

స్వాతంత్ర్యానికి అవసరమైనదీ, మీ సర్వస్వాన్నైనా దానికి సమర్పించండి
—బాలగంగాధర తిలక్

మీ మిత వ్యయముద్వారా
దేశ పటిష్టత

స్వాతంత్ర్యము, దేశ గౌరవము దేశ ప్రజల అభివృద్ధి, త్యాగము ద్వారానే పరిరక్షింపబడతాయి. అడంబరాలను, దుబారా ఖర్చును పరిహరించినట్లయితే, దానిద్వారా దేశము మరింత శీఘ్రముగా అభివృద్ధిచెందడానికి సాధన సంపత్తులను సమకూర్చిన వారౌతారు.

మీరు పొదుపుచేసిన సొమ్ము
దేశావసరాలను పనికివస్తుంది



DA 63/F11

పంచాంగం

మంగళవారం
8-10-1963

శ్రీ శోభకృత్తు సంవత్సర దక్షిణ ఆశ్వయుజ బహుళ పంచమి పగలు 3-21 వరకు మృగశిర రాత్రి 9-42 వరకు, వర్జ్యం తెల్ల వారుజామున 5-45 మొదలు షష్ఠి తిథి.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు నుంది. వస్త్రములు తేజి మానెగింజలు మంది. మిరియాలు, యంత్రసామానులు తేజి.

రైతులకు:- ఎరువులు తోలుటకు, ఇతర దైనందిన కార్యాలకు అనుకూలము.

మంచిచెడులు:- ప్రయాణాలకు, డబ్బు పెట్టుబడులకు, అధికారులను చూచుటకు శుభకార్య నిర్ణయాలకు, అగ్రిమెంట్లకు ప్రతికూలము పాయింత్రం 3-30 కు పైన యంత్రములు వాహనములతో వ్యవహరించుటకు, వ్యాయామక్రీడలకు మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 9-8-4

ఆంధ్రభూమి

మంగళవారం అక్టోబర్ 8-'63

ద్వేష ప్రచారపు వెల్లువ

పాకిస్తాన్ పాలకులు కాశ్మీర్ యుద్ధ విరమణరేఖ వద్ద ఏదైనా కొత్త అఘాయిత్యాన్ని తలపెడుతున్నారా? ఏదో సాకుచెప్పి, అక్కడ తిరిగి సంఘర్షణ రెచ్చగొటడానికి ప్రయత్నిస్తున్నారా? అటువంటి దురుద్దేశం లేకపోతే నియంత అయూబ్ ఖాన్ మొన్నటి ప్రకటనలోని తీవ్రతకు, ఉద్రేకానికి కారణం కనబడదు. కాశ్మీర్ లో పదవ్రేరియాసత్‌ను గవర్నరుగానూ, ప్రధానిని ముఖ్యమంత్రిగానూ హోదాలు మార్చే శాసనం త్వరలోవస్తుందని బక్షీ గులామ్ మహమ్మద్ ప్రకటించేసరికి పాకిస్తాన్ పాలకులు ఒక్కుమ్మడిగా గంగవెర్రులెత్తి పోతున్నారు. బక్షీ ప్రకటనలో అక్రమమైనదీ కొత్తదీ ఏదీ లేదు. కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని మెట్లుమెటుగా తగ్గించి ఇండియన్ యూనియన్ లో ఒక రాష్ట్రంగా క్రమంగా లీనం చేయడానికి ఏనాటి నుండో తీసుకుంటున్న చర్యలలో యిదొకటి

దానినొక సాకుగా తీసుకుని నియంత అయూబ్ ఖాన్ తీవ్రమైన ప్రకటన ఒకటి జారీ చేస్తూ ఇండియా నూ, బ్రిటన్ నూ అమెరికా నూ దారుణంగా దుమ్మెత్తి పోశారు. మనకు ఆ రెండు దేశాలూ చేస్తున్న "ఘోరి" మిలిటరీ సహాయం వల్ల కొత్త ధైర్యం తెచ్చుకుని కాశ్మీర్ విషయంలో కొత్త కుట్రలు తలపెడుతున్నామట. అంచేత, మన "కుట్రనుండి" జమ్మూ-కాశ్మీర్ ప్రజలను "రక్షించడానికి" తగిన ప్రతిచర్యలు తీసుకునే హక్కును పాకిస్తాన్ అవుసరమైతే వినియోగించుకుంటుందట. అంటే అర్థమేమిటి?

అర్థమేమిటో తక్కిన నాయకులు వివరించారు. పాకిస్తాన్ ఆరోగ్య మంత్రి ఫజుల్ ఖాదర్ చౌదరి, హోమ్ మంత్రి హబీబుల్లా ఖాన్, న్యాయశాఖ మంత్రి ఖుర్షీద్ అహమ్మద్-అందరూ తలకొక రకంగా మాటాడి చిట్టుకవిత్వంలోకి దిగారు. "ఇండియాకు బుద్ధి తిరిగింది." అని ఒకరంటే "ఇండియాకు బుద్ధి చెడింది"- అని మరొకరంటున్నారు. ఉవ్వెత్తుగా ద్వేష ప్రచారాన్ని సాగిస్తున్నారు. "ఆజాద్ కాశ్మీర్" ప్రస్తుత ప్రెసిడెంటు, మాజీ ప్రెసిడెంట్లచేత చిలకపలుకులు పలికిస్తున్నారు. యుద్ధవిరమణ రేఖను సంరక్షించే బాధ్యతను పాకిస్తాన్ ప్రభుత్వం విడిచిపెట్టి ఆజాద్ కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛనిస్తే, ప్రజలు సాయుధ పోరాటాన్ని పునఃప్రారంభిస్తారట! ఈ సమస్యను పరిశీలించడంకోసం అక్టోబరు 20వ తేదీన 'విమోచన సంఘం' సమావేశమవుతుందట!

ఈ ప్రగల్భాల కంతటికీ ఒకటే అర్థం. బ్రిటన్, అమెరికాలను భయపెట్టి ఇండియాకు ఆయుధ సహాయం ఇవ్వకుండా చేయడానికి గట్టిగా ప్రయత్నించడం ఒక యెత్తు. సరిహద్దుల వద్ద చిన్న చిన్న సంఘర్షణలు రెచ్చగొట్టి ఇండియాయే దురాక్రమణ చేసిందని ప్రచారం చేయడం మరొక ఎత్తు. వాటికోసం పాక్ పాలకులు యింత జిత్తుల మారితనాన్ని ప్రయోగిస్తున్నారు. పాకిస్తాన్-కమ్యూనిస్టు చైనా కలిసి పన్నుతున్న వ్యూహంలో యిదొక భాగం. బ్రిటన్ అమెరికాల సహాయ సానుభూతులతో కాశ్మీర్‌ను కబళించడానికి ఇంతకాలమూ పాకిస్తాన్ చేసిన ప్రయత్నం నెగ్గలేదు; ఇకముందు నెగ్గే ఆశ కూడా లేకపోయేసరికి పాకిస్తాన్ గంగవెర్రులెత్తుతున్నది. అమెరికాను బెదిరించడానికి చైనాతో నెయ్యం కలిపింది. చైనా దురుద్దేశాలు వేరే ఉన్నాయి. కాశ్మీర్, సింకియాంగ్ - ఆ కీలక ప్రాంతంలో ఎలాగైనా నిప్పు ముట్టించి, రష్యా - అమెరికాలను పరీక్షకుపెట్టాలని చైనా సాహసిస్తున్నది.

పాకిస్తాన్‌కు కాశ్మీర్‌ను అంటగట్టి, తద్వారా ఆ కీలక ప్రాంతాల్లో స్థావరాన్ని ఏర్పరచుకోవాలని అమెరికా పన్నుగడ. సరిగ్గా అదే ప్రయత్నాన్ని చైనా చేస్తూండేసరికి అమెరికా తత్తరపడుతున్నది. తన వైదేశిక విధానాన్ని ఎలాగ మార్చుకోవాలో తెలియడం లేదు. పాకిస్తాన్‌ను వదులుకోలేదు, చైనా నాలిబ్బంధనను సహించలేదు-అమెరికన్ పాలక వర్గానికి గొంతుకలో పచ్చి వెలక్కాయ పడింది. ఐతే-అమెరికన్ పరిపాలకులు క్రమంగా ఒకటి గ్రహిస్తున్నారు. ఏది యేమైనా ఇండియాను బలహీన పడనివ్వకూడదు. ఆసియాలో చైనా విజృంభణను అరికట్టాలంటే పటిష్టమైన ఇండియా అవసరమని తెలుసుకుంటున్నారు.

అందుకే అయూబ్ ఖాన్ ఆర్భాటాన్ని, బెదిరింపులను కొంతవరకూ పెడచెవిని పెట్టడానికి అమెరికన్ ప్రభుత్వం నిర్ణయించింది. అయూబ్ ఖాన్ ప్రకటన మరునాడే వాషింగ్‌టన్ నుండి ఒక వార్త వెలువడింది. 1964 ఆర్థిక సంవత్సరంలో ఆరుకోటడాలర మిలిటరీసహాయం ఇండియాకు అమెరికన్ ప్రభుత్వం కేటాయించిందట. అది చాలాస్వల్ప మొత్తం. ఐతే అంతవరకూ అది ధైర్యమేనని చెప్పాలి. అయూబ్ ఖాన్ ప్రభావం నుండి బయటపడడానికి అమెరికాకు కొంత సమయం పడుతుంది. ఈలోపుగా లాంఛన ప్రాయమైన సహాయం మాత్రమే మన కందుతుంది. ఆ సంగతులుంచి, మన కర్తవ్యాలను మనం ఆలోచించుకోవాలి. కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖవద్ద అప్రమత్తంగా ఉంటూ రక్షణ పాటవాన్ని పెంచుకోవాలి. అయూబ్ ఖాన్ హుంకరింపులకు అదొక్కటే జవాబు.

రాజకీయ పర్యావలోకనం

భారత కమ్యూనిస్టులలో చీలిక: వారి ఎత్తుగడలు

చైనా-రష్యా వివాదం 1956 నుండీ వుంది, అంతకుముందు అంటే స్టాలిన్ బండారము కృశ్చేవ్ బయట పెట్టిన నాటినుండి భారత కమ్యూనిస్టులలో వివాదాలు ప్రారంభమయ్యాయి ఒక రాజకీయ పార్టీలో వివాదములు ప్రారంభమైనప్పుడు అవి ఎంతవరకు వ్యక్తిగతములో ఎంతవరకు సిద్ధాంత పరమైనవో ఎంతవరకు ఎత్తుగడల వ్యత్యాసముల వల్ల వచ్చినవో చెప్పడం కష్టమవుతుంది. ప్రతి ముఖ పోరాటానికి ఒక సిద్ధాంతం అవసరం అట్లాగే ప్రతిసిద్ధాంత పోరాటానికి ముఖాముఖం తప్పనిసరి ఇతర పార్టీలను అతి హేయంగా ముఖా పోట్లాటల మురికి కూపములని నిందించుతున్న కమ్యూనిస్టు పార్టీకి సరిగ్గా ఇప్పుడదే జాడ్యం పట్టుకొంది "మారి సిద్ధాంతపోరాటం" అని వారెంత డబాయించుదామనుకున్నా వారి కుమ్ములాటలు బజారునపడి రాజకీయం రచ్చబండకు వచ్చేసింది

రష్యా-చైనా వివాదం ఇంతకన్నా అధ్వాన్నమయిన దశకు వచ్చేసింది ఇరు దేశాల ప్రతినిధులు మాస్కోలో సంప్రదింపులకై సమావేశం అయినంతవరకూ అదెదో చీకటిగది సంఘర్షణ అనుకుంది లోకం. సమావేశ ఫలితాలు అధికారయుతంగా ప్రకటింపకపోయినా-తర్వాత పాగుతున్న పరస్పర దూషణలు విడుదలైన తీరు చూస్తే చాలా దూరం పోయిందనిపిస్తుంది. కాని విచిత్రమైన విషయమేమిటంటే "కృశ్చేవ్ అమెరికాకు సలాంకొట్టాడు. రష్యాలో పెట్టుబడి దారీ విధానానికి పునాదులు వేస్తున్నాడు నిజమైన విప్లవకారులు త్రోక్కివేసి అధికారమును చేపట్టిన అధముడు" అనే ధోరణిలో చైనా గొంతుకలు అరుస్తుంటే "నిజానికి కమ్యూనిస్టుల పేరుతో రైతులపై కార్పొరేట్ హింసాకాండ రచయితలపై దౌర్జన్యం, చైనా యుద్ధోన్మాద దర్పము, జాతీయ అహంకారంతో పొరుగువారిపై దురాక్రమణ" లాంటి వెన్నో రష్యన్ కార్యకుల గొంతుకలు వినిపిస్తున్నాయి. ఈ దేశాలను గురించి యివేవివరాలు వెలిబుచ్చినందుకు ఆరుమాసాలక్రితం ఇద్దరూ కలిసి యితరులను నిందించారు తిట్టిన తిట్టు తిట్టుకు డాదుమ్మెత్తిపోశారు; దొంగలు కలహిస్తే సొత్తుగుట్టు బయటపడుతుందన్నట్లు వీరి కలహంవల్ల కమ్యూనిస్టు ఉద్యమ నగ్నస్వరూపం బయటపడిపోతూంది

* * *

భారత కమ్యూనిస్టుపార్టీలో సిద్ధాంతం పేరుతో సాగిపోతూండిన తెరవెనుక కలహం ఇప్పుడు రచ్చబండ రాజకీయం కావడంతో చాలాసంగతులు బయటకు దుమ్మెత్తాయి మితవాద ఆధిపత్యమున్న పార్టీలో ప్రవేశపెట్టి పార్టీకి విధేయుడుగా మార్చివేసి-కమ్యూనిజానికి తిరిగి

జి. సి. కొండయ్య
(ఎం. ఎల్. ఏ.)

అపచారం చేస్తున్నాడనిడాంగే- ఆయన బృందంపై అతివాదులనుకునేవారు లేవనెత్తిన దుమారం ఇప్పుడు తారస్థాయి అందుకున్నట్లుంది; ఎవరో తెడాంగే వాదమును డాంగే ముఖాను వ్యతిరేకిస్తున్నారో - వారిని చైనా ఏజంటులని చెప్పి డాంగే ముఖా నెత్తుకు తిట్టిస్తు ఇచ్చాడని. అందవలన ప్రత్యేకించి కొంత మందిపే అరెస్టులు దేశరానికూడ చెప్పబడుతూంది అతివాదులనబడే వర్గం బలంగా వున్న పశ్చిమ బెంగాలు, తదితర రాష్ట్రాలలో అతివాదుల చేతులలో వుండిన ఆఫీసులను - నాయకులు జైల్లోవుండగా చూచి డాంగే ముఖా స్వాధీనం చేసుకొన్నదని-పరస్పర అభియోగముల పోరాటం ఒకవైపు సాగుతుంది చైనా-రష్యాల రగడ బహిరంగ పోరాటంగా బయటపడగానే భారత కమ్యూనిస్టుల సంఘర్షణ సిద్ధాంత స్వరూపం ధరించింది అతివాదులని చెప్పబడే వర్గ-చైనావర్గం గానూ, మితవాదులనబడే వర్గం రష్యావర్గంగానూ బయటపడిపోయారు. భారత కమ్యూనిస్టుల యీ పోరాటంలో- రష్యా-చైనా రగడ మినహా-భారత దేశవర్గం లేకపోవడం గమనార్హం ఏ దేశంలో వున్నా-ఏ పేరు తోవున్నా కమ్యూనిస్టు వర్గాలు అటు రష్యాకో-ఇటు చైనాకో జాబేదార్లుగా మాత్రమే వుండగలరని తేలిపోయింది.

కమ్యూనిస్టుగావుంటూ జాతీయతను కలిగివుండడం దుష్పాధ్యమ జాతీయతను అధికారంలోవున్న కమ్యూనిస్టు పార్టీలు (రష్యా-చైనా లాగా) రెచ్చగొట్టే - కమ్యూనిజం పేరుతో వాటి సామ్రాజ్యవిస్తరణకు ప్రయత్నించడం మినహా ఇతరత్ర కాపేరదని యీ వివాదం మరింత తేటతెల్లం చేసింది.

* * *

కమ్యూనిస్టు ప్రపంచానికి రష్యా ఒక్కటే మతాధిపతిగా వున్నప్పుడు అంతర్గతంగా ఏ వివాదం తలఎత్తినా అత్యంతలో అంతరష్యాకు తోడుకుంటుపెట్టేవారు ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రపంచంలో పెద్దదేశమైన చైనా కమ్యూనిస్టు ప్రాధాన్యం కూడా తోడ రష్యా మతాధిపత్యానికే ఉపద్రవం ఏర్పడింది కమ్యూనిజం ఎంత గట్టిగా బిగించినా ఇతర దేశ సహకారం లేకుండా ఏ దేశంలోనూ నెలకొనడం కష్టం. ఈ కారణంవలన రష్యా చుట్టుపట్ల వున్నపార్టీలు-అంటే యూరోపు పార్టీలు- రష్యాపై ఆధారపడడం చైనాకు రావులోవుండే పాట్లు చైనాకు వంతపాడడం తప్పదు ఇక సిద్ధాంతరీత్యా పోరాటాలు అన్ని పార్టీలలోనూ అంతర్గతంగా సాగినా- కమ్యూనిస్టేతర దేశాలకు కమ్యూనిస్టుదేశాలలో వుంటే సరిహద్దు దేశంలో వున్న కమ్యూనిస్టుపార్టీ ఎత్తుగడలద్వారా-విరీ ప్రమాదమును అంచనా వెయ్యాలి.

* * *

భారత దేశంలో చైనా వర్గమంటూ లేనేలేదనే అది అభివృద్ధి నిరోధకుల కల్పిత ప్రచారమని జాంగే ఆయన ముఖా మొన్నటి వరకూ ప్రకటిస్తూ వచ్చింది, దీనికి కారణం రష్యా-చైనా

(మిగతా 6వ పేజీలో)

జీవన వ్యయపట్టికకు అనుగుణంగా కరువుభత్యం నిర్ణయించాలి

కమ్యూనిస్టుపార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించనున్నట్టు శ్రీ యస్.ఎ.డాంగే ప్రకటన

బొంబాయి, అక్టోబర్ 7

జీవన వ్యయప్రమాణ సూచికకు అనుగుణంగా పనివారి కరువుభత్యం నిర్ణయించాలనికోరుతూ దేశవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని తన పార్టీ త్వరలోనే ప్రారంభించనున్నట్టు భారత కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ యస్.ఎ. డాంగే నిన్న సాయంత్రం ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రకటించారు.

ప్రస్తుతం ఈ నియమం, జనము, చక్కెర, సిమెంటు పరిశ్రమలలో మాత్రమే పాటించబడుతూ ఉన్నదనీ, దేశంలోని ఇతర పరిశ్రమలలోకూడా ఈ నియమాన్ని పాటించడం అవసరమని ఆయన అన్నారు. ప్రతి కార్మికునికి ఒక వెల జీతం లోనస్‌గా ఇవ్వాలనికూడా తన పార్టి డిమాండ్ చేయగలదని ఆయన అన్నారు.

రక్షణ సన్నాహాలు పటిష్ఠం చేయాలి

శ్రీ ఎస్. ఎం. జోషి ఉద్ఘాటన

అమృతసర్, అక్టోబర్ 7 (పి. టి. ఐ)

భారతభూభాగం నుండి చైనా దురాక్రమణదారులను త్రిప్పికొట్టేవరకు ప్రజలు విశ్రమించరాదని వారి కృషిని సడలించకూడదని, యివ్వాళ ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఎం. జోషి ఉద్బోధించారు. చైనా, పాకిస్తానులు మన దేశంపైన ఉద్రేకిస్తున్న సవాలును ఎదుర్కొనటానికి, ప్రజలు రక్షణ కృషిని నిరవధికంగా కొనసాగించాలని ప్రజా నీకంలో విజాన వ్యాప్తి కలిగించటంపట్ల తమ పార్టి కృషి విస్తుందని కూడా ఆయన అన్నారు.

ఈ క్లిష్ట పరిస్థితిలో పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాతో చెలిమి చేయటం భారత దేశపు భద్రతకు తీవ్ర ప్రమాదమని శ్రీ జోషి యిక్కడ బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు.

ఆయన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు:

"కాంగ్రెసు ప్రభుత్వం 16 సంవత్సరాల పరిపాలనా కాలంలో ప్రజలస్థితిని మెరుగు పరచలేక పోయింది. ఈ కాలంలో ప్రజల ఆర్థిక స్తోమతు విపరీతంగా క్షీణించింది."

"శ్రీ నెహ్రూ, ఆయన ప్రభుత్వం దేశం యొక్క స్వాతంత్ర్యాన్ని కాపాడి, పజానీకంలో ఆకలి, దారిద్ర్యము నిరుద్యోగము తొలగించి లేకపోయి నందువల్ల శ్రీ నెహ్రూ రాజీనామా చేయాలి" అని ఆయన కోరారు.

అత్యవసర పరిస్థితిలో ప్రచారావశ్యకత

ఇతోధికమైనదని శ్రీ లక్ష్మీనరసయ్య వివరణ

నల్లగొండ, అక్టోబర్ 7

జాతీయ అత్యవసర పరిస్థితిలో ప్రచారావశ్యకత పూర్వాంకంకంటే ఎక్కువైనదని పరిశ్రమలమంత్రి డాక్టర్ యమ్ లక్ష్మీనరసయ్య ఈ నెల 4వ తేదీన ఇక్కడ రక్షణ, ప్రణాళికా ప్రచారోత్సవాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు నల్లగొండ టౌన్ హాలులో జరిగిన ఈ ఉత్సవానికి మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

మేడ్చల్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు

మేడ్చల్ అక్టోబర్ 6 (ఎ. ఎస్. ఎస్)

మేడ్చల్ మార్కెటింగ్, సొసైటీకి జరిగిన ఎన్నికలలో పంస్థ నూతన పాలక వర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీ యుతులు ఎ. పర్శింగరావు, ఎల్. జగదీశ్వరయ్య సభ్యులు:- శ్రీయుతులు కిషన్ రావు (యామిజాల్) వీరారెడ్డి (మూడుచింతలపల్లి) ఎస్. మాధవరెడ్డి (గొడవల్లి) ఘంటా బాలయ్య (యాప్రాల్) నరసింహారెడ్డి (కాప్రా) అనంతాచార్యులు (గొడవల్లి) ఇంద్రసింగ్ కుట్టిల్లపూర్)

భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కొనడానికి ఐక్యత అవసరం

శ్రీ చవాన్ ఉద్ఘాటన

జబల్‌పూర్, అక్టోబర్ 7

దేశ భవిష్యత్తును ధైర్యస్థైర్యాలతో ఎదుర్కొనవలెనంటే, జాతీయ సమైక్యత అత్యంత అవసరమని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న రాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

దేశ పటిష్టతకు ఐక్యత పునాది వంటిదని రక్షణ మంత్రి అన్నారు. ప్రజల అండదండలు కొరవడడం వల్ల గత చరిత్రలో అనేక సామ్రాజ్యాలు పతనమైపోయినవని, ప్రజలు సమర్థించినప్పుడే ప్రభుత్వాలు పటిష్ఠంగా ఉండగలవనీ ఆయన అన్నారు.

యుగస్లావియాకు అమెరికా సైనిక సహాయానికి ప్రెసిడెంట్ కెన్నెడీ సమర్థన

వాషింగ్టన్, అక్టోబర్ 7 (పి. యస్. పి.)

యుగస్లావియా అంతర్జాతీయ కమ్యూనిస్టు కుట్రదారుల యాజమాన్యంలో ఉన్న దేశం కుదువపెట్టి అమెరికా నుండి సైనిక సహాయం పొందడానికి అర్హమైనదని ప్రెసిడెంట్ కెన్నెడి అన్నట్టు నిన్న ఇక్కడి తెలియవచ్చింది

నిన్న ప్రమరితమైన కెన్నెడీ ప్రకటన గత మే 14వ తేదీన విదేశ సహాయ ఉపసంఘం ముందు చేసినది అమెరికాలో నిర్మించిన సైనిక సామగ్రి మరమ్మతులు చేయడాల నిమిత్తం యుగస్లావియా కోసం 20 లక్షల రుణ సహాయం మంజూరు సందర్భంలో కెన్నెడి ఈ విధంగా ప్రకటించారు

జాతీయ వన్యమృగ సంపద ఎందుకు క్షీణిస్తున్నది?

ఒక షికారీ వన్యమృగ రక్షణ గురించి మాటాడటం మామూలు పరికకు అసంబద్ధంగా కనబడవచ్చు. కాని వేట ఒక ఆట విజ్ఞమైన ఆటగాడు ఆటను మూతబడ్డుడై ఆడుతాడు తీరిక సమయాలను అడవులలో గడపే షారికీ ఆటవిక జీవితాన్ని గురించి అతిత్వరలో తెలుసుకుంటాడు అక్కడ నివసించే వన్యమృగాలతో వ్యాపారం జరిగితే వాటిని, వయస్సు కాలాకాలాలలో నిమిత్తం లేకుండా విచక్షణారాహిత్యంగా చంపడం జరుగుతుంది

అక్రమ వేటగాడు సాధారణంగా తపంతిటకాసే వేటసాగిస్తాడు. ఒక్కొక్కప్పుడు మిత్రుల తరపున సాగిస్తాడు అక్రమ వేటగానికి అడవి గుట్టుమట్టులన్నీ తెలుస్తాయి అతనిని పట్టుకొనడం బహుకష్టసాధ్యం మూలమూత్రత్రిశ్యాల్లో నిన్నీ విషయాలలో అక్రమ వేటగాళ్లంతా ఒకటే వారు బహుస్వామివారులు చంపటమే వారికొక సరదా, ఒక జాతిని రక్షించాలనే శ్రద్ధకొని పుణ్యసాధనాని వారికి బాస్తి.

నాశకార్యార్థం చేసు షారిని మూడు వర్గములుగా విభజించాము. 1 అలవాటయిన అక్రమ వేటగాళ్లు, 2 ధనిక అక్రమ వేటగాళ్లు 3 అప్పుడప్పుడు అక్రమవేట సాగించేవారు.

అలవాటయిన అక్రమ వేటగాళ్లు

అడవులకు సమీపంలో గల గ్రామాలు లేక పట్టణాలలో నివసించేవారు అలవాటయిన అక్రమ వేటగాళ్లు వారు ఆటవికి జాతులలోని వేటగాళ్ళవలెనే తరతరాల నుంచి అడవులలోను, వాటి చుట్టుపట్ల నివసిస్తున్నారు. వారికి చిన్నతనంనుంచి ధనుర్విద్య కాని తుపాకీ ప్రయోగం కాని తెలిసివుంటుంది జంతువుల వునికిని పసిగట్టడంలో మంచి నేర్పు వుంటుంది వేట మృగాలను చంపడం తమ జన్మహక్కని వారి అభిప్రాయం

వంటల రక్షణ తుపాకులను విచక్షణారహితంగా యిచ్చుటచే యిటీవలి సంవత్సరాలలో యీరకం అక్రమ వేట పెచ్చుపెరిగిపోయినది. ఈ తుపాకులు, పందులు, చిరుతపులులవంటి జంతువులనుంచి పంటలను కాపాడుకొనుటకై, రైతులకు యివ్వబడుతున్నవి. ఇవన్నీ రాత్రివంచరించే జంతువులు కావటాన రైతులు రాత్రిళ్ళు పొలాలకు కాపలాకాసుకోనే సమయంలో వాటిని పేల్చి అట్టి మృగాలను బెదరించివేస్తారనే వుద్దేశంతో యివ్వబడినవి వ్యాపారస్తులు అక్రమ వేటగాళ్ళకు మందుగుండును, డబ్బును యివ్వడంతో వేటమృగాలలో ఆడ, మగ విచక్షణలేకుండా అన్నీ నశించిపోతాయి వ్యాపారస్తుడు గ్రామీణునితో సంప్రదించడం సులభంకూడాను.

ధనిక అక్రమ వేటగాళ్లు

వీరు క్రూరులై జ్ఞానం లేకుండా జంతువులను చంపి పాధ్యమైనంతతక్కువ శ్రమతో, యెక్కువ జంతువులను వేటాడిన కీర్తిని సంపాదించదలచెవని చూస్తారు వారు తమ విదేశీ లేక స్వదేశీ మిత్రులను వెంట తీసుకొని, స్పాట్ లైట్లతోను, ఆయుధ సంపత్తితోను అడవులలో తిరుగుతారు. వారి ప్రధాన లక్ష్యాలు పెద్దపులి చిరుతపులి, ఎలుగుబంటు అయినప్పటికీ వారి కంటబడిన మరియే యితర జంతువైనా సరే వారు ప్రాణాలతో పోనివ్వరు ధనిక అక్రమ వేటగాళ్లకు

(మిగతా 6వ పేజీలో)

ప్లానింగ్ కమిషన్ పై నెహ్రూ విమర్శ

(1వ పేజీ తరువాయి)

వడం చూస్తే ప్రభుత్వయంత్రాంగంలో జీవించి పోయిన అనవసరమైన పనిపాడిగింపు తత్వం ప్లానింగ్ కమిషన్‌లో కూడా ప్రవేశించిందని స్పష్టమై పోయిందని ఆయన అభిప్రాయ పడ్డారు

విజ్ఞానశాస్త్ర జాతీయ పరిశోధనా సంస్థ ప్రశంసనీయమైన విధంగా పనిచేస్తున్నాయని, ముఖ్యంగా అత్యవసర పరిస్థితి కాలంలో ఆ సంస్థలు గణనీయమైన విజయాలు సాధించాయని ప్రధాని అన్నారు అయినా అంతా సవ్యంగా ఉందన్న అభిప్రాయం తనకు కలుగలేదని పరిశోధనా సంస్థకు డైరెక్టరుకోసం అన్వేషణ పరతరబడిగా సాగుతోందని ప్రధాని అన్నారు ఇంతగా జాప్యానికి కారణం ఉన్నత స్థాయి సమూహాలకు చెందిన వ్యక్తులు తయారుచేయడంలో రక్షణలోనూ లేక సెలెక్షన్ పద్ధతిలోనూ తెలియకుండా ఉందని ఆయన అన్నారు

ప్రభుత్వం వ్యవహరించే కార్య పద్ధతులను తమందరికీ చేరకుండా శాస్త్రజ్ఞులు ఎవరూ జాగ్రత్త వహించాలని ప్రధాని హెచ్చరించారు

ఇండియాలో విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అందుకు సరైన వ్యక్తులను ఎరి వారికి కార్యభారాన్ని అప్పగించడం జరగాలని అన్నారు

డాక్టర్ కొఠారి అధ్యక్షోపన్యాసం

ఇండియన్ కాంగ్రెస్ సైన్సు విభాగపు వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ డి. యస్. కొఠారి మన దేశం ఇండియా విజ్ఞాన శాస్త్ర రంగంలో ఇతోధిక అభివృద్ధి కోసం స్నాతకోత్తర పరిశోధక శాలలు యూనివర్సిటీలలో ఏర్పడాలన్నారు.

ఓనవాణి

తెలుగు కన్నడ భాషలకు ఏకలిపి

ఆర్యా!

ఆంధ్ర ప్రభుత్వం నియమించిన తెలుగు లిపి సంస్కరణ సంఘము సమర్పించిన నివేదిక ప్రజాభిప్రాయం కోసరం ఆంధ్ర పత్రికలో ప్రకటింపబడింది ఈ సంఘం వారు తమ సిఫార్సులలో తెలుగు-కన్నడ భాషలకు ఏకలిపిని రచించుట ఒకటి ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలు రెండును సంప్రదించి దీనికి కార రూపం ఇవ్వాలని కూడా యీ సంఘము వారు సూచించారు.

బళ్లారిలో జరిగిన అఖిల కన్నడనాడు యొక్క సాహిత్య సమ్మేళనము వారు కూడ ఈ రెండు భాషలకు ఏకలిపి కావాలని తీర్మానం చేశారు. ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలు కూడా ఏకలిపి తీర్మానాన్ని ఒప్పుకున్నట్టు లోగడ ప్రకటింపబడింది.

ఇప్పుడు ఉభయ ప్రభుత్వాల తరపున ఉమ్మడిగా ఒక సలహా సంఘాన్ని నియమించిన ఎడల సాంస్కృతిక సమైక్య సాధనమైన ఏకలిపిని రచించు రీతులను సాధకం చేయగలదు.

ఏకలిపి నిర్ణయించిన యెడల అచ్చుపనిముట్లభారం కాగలదు అచ్చు టైపులు తయారీలోను, ఉమ్మడిగా టైప్ రైటర్ లను, లినో టైపును ఇతర యాంత్రిక సాధన సామగ్రిని ఉమ్మడిగా తయారై వరసముగా అందుబాటులో అభించగలదు. ఆర్థికముగా అనుకూలించును

కాబట్టి ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలు సత్వరము ఈ విషయమై శ్రద్ధ వహించగలరని ఆశిస్తున్నాను.

కె.వి. చలపతి,
పత్రికా రచయిత,
మదనపల్లి, చిత్తూరు జిల్లా

* * *

శ్రీకాకుళం జిల్లాలో అనావృష్టి పరిస్థితులు

ఆర్యా!

శ్రీకాకుళం జిల్లాలో, అన్నితాలుకాలలోను, బహుళా పాలకొండ, పార్వతీపురం, నరసన్నపేట తాలూకాలలోని కొన్ని గ్రామాలు తప్ప మిగతా జిల్లా యావత్తు అనావృష్టికి లోనైనది.

24 లక్షలు జనాభాగల ఈ జిల్లాలో ఏ ఒక లక్ష జనాభాకు పంపిణీచేసిన పొలములకు మాత్రమే పైన నీటి సరఫరాకు తగిన అవకాశం ఉంది.

తక్కిన తాలూకాలు, అనగా పాలూరు, బొబ్బిలి, పార్వతీపురం పోంపెట చీపురుపల్లి, ఇచ్ఛాపురం పాతపట్నం, శ్రీకాకుళం, నరసన్నపేట తాలుకాలలో పరిస్థితులను ప్రత్యక్షంగా చూచినాను.

ప్రభుత్వము సత్వరంగా నీటిపారుదల స్కీములను అమలుపరచి, జిల్లాలో వెంటనే, కరువుపనులు ప్రారంభించడం అవసరం

జిల్లా మొత్తంలో ఒకలక్ష ఎకరములు సాగు అవుతున్నది.

జిల్లా అంతటా శిస్తు రెమిషన్ ప్రకటించి, కరువు పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

యస్. జె. రావు.

* * *

గోకినేపల్లిలో పంచదార పంపకం అవకతవకలు

ఆర్యా!

గోకినేపల్లి గ్రామమునకు రెండు బస్తాల పంచదార వస్తుంది. ఈ పంచదారను పంచటంలో అవకతవకలు జరుగుతున్నాయి. కుటుంబ సంఖ్య సమానముగా మన్నప్పటికి వారికి పంచదార సరిగా పంచడంలేదు.

ముఖ్యంగా పంచదార తూకంలో చాలాఅన్యాయం జరుగుతున్నది చాలా కట్టుటంకూడా సరిగా లేదు. చాలా సరిగా లేదని నిరూపించిన వ్యక్తిని దూషిస్తున్నాడు.

ఈ కంట్రోలు పరిస్థితులలో జరుగుతున్న ఈ దుర్వ్యవస్థపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోగలదని వినయంగా మనవి చేస్తున్నాను

మతాచ్చా సత్యనారాయణ,
గోకినేపల్లి.

* * *

సంగారెడ్డికి రాత్రిబస్సుల ఆవశ్యకత

ఆర్యా!

పైదరాబాదు నుండి సంగారెడ్డికి సాయంత్రము 6 గంటల తర్వాత ఒక్క బస్సుకూడా లేదు. అందువల్ల పైదరాబాదునుండి సంగారెడ్డికి వచ్చే సామాన్య ప్రజలు అనేకఇక్కట్లకు లోనగుచున్నారు. సంగారెడ్డివచ్చే చివరబస్సు దాటిపోయి పిమ్మట ఆ బస్సుకి వచ్చిన ప్రయాణీకులు నిరాశతో మరలిపోవటమే కాక రెండుమూడు రూపాయి లతో పైదరాబాదులో నేడు దవలా వస్తున్నది. కాబట్టి ఆర్ టి సి అధికారులు ఈ విషయాన్ని గమనించి సాయంత్రము 6 నుండి 8వరకు పైదరాబాదునుండి సంగారెడ్డికి బస్సులు ఏర్పాటు చేయగలరని ప్రార్థన.

సంగారెడ్డి పి. చంద్రమౌళి

వైరా బ్లాకుప్రాంతాలలో కరువు పరిస్థితులు

ఖమ్మం, అక్టోబర్ 7

మధిర తాలూకాలో కొంతప్రాంతం వైరా బ్లాకులలో కొంతప్రాంతం కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నట్టు ఇక్కడి అధికారిక వర్గాలు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. అవర్షపాతం లేకపోవటం వలన, పాక్షికమైనదాయి కొన్ని ప్రాంతాలలో జొన్నపంటకూడా దెబ్బతిన్నది. గత 20 సంవత్సరాలలోను మధిర తాలూకాలో ఏడాది సగటు వర్షపాతం 34 అంగుళాలవుతే ఈ ఏడాది 16 అంగుళాలుమాత్రమే.

ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శిచే అశ్వారావుపేట సంత పరిశీలన

ఖమ్మం, అక్టోబర్ 7 (ఎ.ఎన్.ఎస్.)

ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి శ్రీ సయ్యద్ హసీం అలీఖాన్ అశ్వారావుపేటవద్ద సంతను, బారపు మార్కెట్టును పరిశీలించారు. గ్రామీణ ప్రజలు మార్కెటులో జరిపే వ్యాపారాన్ని ఆయన పరిశీలించారు.

అక్కడ ఉన్న దర్జీశాల వారిని విశేషంగా ఆకర్షించింది సంతమార్కాస్తమయంతో మగిసేటప్పటికి, దర్జీలు దుస్తులను కుట్టి వాళ్ళవాళ్ళకు యివ్వటమేనని, వారు అరణ్యవాసపు, వస్త్ర జాతిని పదిలపరచటంలో సహకరించాలని ఆయన అన్నారు.

విచక్షణారహితంగా వన్యమృగాలను వాల్చివేసే పద్ధతిని నిరోధించాలని జిల్లా కలెక్టర్ తెల్పారు.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ శ్రీ ఎం ఎ ఖుద్దూస్, అతిథులకు స్వాగతం పలుకుతూ, నల్లగొండ జిల్లాలో వన్యమృగాలు కొద్దిగానే ఉన్నవని యిక్కడి అరణ్యాలు వైశాల్యం కూడా బహు స్వల్పమేనని అన్నారు.

శ్రీయుతులు పి. వి. రంగారావు (బ్యాడ్మింటన్ వాది), టి. వెంకటనారాయణ, పి. హెచ్. శంకరరావు ఎం ఎల్ సి, కె. చినవెంకటరామారావు ప్రభృతులు ఈ సందర్భంలో ఉపన్యసించారు

ఫారెస్టు రేంజర్ శ్రీ శర్మ వందన సమర్పణచేశారు.

నిజామాబాదు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వార్షికోత్సవం

నిజామాబాదు అక్టోబరు 7 (స్వ వి.)

నిజామాబాదు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వార్షికసభ. శ్రీ కాశీబాధ్ రావు ముప్కాల్ అధ్యక్షతన జరిగింది కార్యదర్శి శ్రీ జి రామారావు రిపోర్టు చదివినారు 1962-63 సంవత్సరంలో బ్యాంకు రు. 6 70,91,175 లకు వ్యాపారము చేసినది దానిపై రూ. 2 02,24[illegible]/-ల లాభం పొందిందని, రిపోర్టులో పేర్కొనబడినది.

నేలకొండపల్లి విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవం

నేలకొండపల్లి, అక్టోబర్ 7

ఈ నెల 4వ తేదీ స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల "స్వపరిపాలనా దినోత్సవం" జరుపబడింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రమశిక్షణ ఉత్సాహం ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ గారు; డి ఇ ఓ గారు పరిశీలించిన విద్యార్థులు కార్యక్రమ వివరాలను సమీక్షించారు శ్రీ కె జగన్నాథావధానులవారు స్వయం పరిపాలనోత్సవ ప్రాముఖ్యతను, కార్యనిర్వాహణయందు విద్యార్థులకు లభించే శిక్షణనుగురించి ప్రసంగించారు. విద్యార్థి సంఘాధ్యక్షుల వందన సమర్పణ చేశారు.

నిజామాబాదు జిల్లా మహిళా రాజకీయ సమ్మేళనం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, అక్టోబర్ 7

నిజామాబాదుజిల్లా ప్రథమ మహిళా రాజకీయ సమ్మేళనంవచ్చే నెలలో జరుపుటకు చురుకుగా ప్రయత్నాలుజరుగుతున్నవి శ్రీమతి కమలా కృష్ణారెడ్డిని ఆహ్వాన సంఘ అధ్యక్షురాలిగా ఎన్నుకొన్నారు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ చౌటపల్లి హన్మంతరెడ్డి సమ్మేళనమునకు కావలసిన సదుపాయాలు చేస్తున్నారు

న్యాయవాది సరపంచ్‌పై హత్యా ప్రయత్నం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 7

ఆర్మూరు తాలూకా న్యాయవాది గ్రామపంచాయతీ అధ్యక్షుడైన శ్రీ మూర లింబయ్యను గత నెల 30 వ తేదిన చోట బాలరాజు అనే వ్యక్తి కత్తితో పొడిచినట్టు తెలుస్తున్నది ఫ్రీమ్ గల్ పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిష్టరు చేయబడింది ఆర్మూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ మూర లింబయ్యను చేర్చారు.

కామారెడ్డిలో 5 గుడిశెల దగ్ధం

నిజామాబాద్, అక్టోబర్ 7

కామారెడ్డి బస్‌స్టాండు సమీపంగా ఈ నెల 2వ తేదీ అగ్ని ప్రమాదం వల్ల 5 గుడిశెలు దగ్ధమైనవి మంటలను ఆర్పబోయి రిజా డ్రైవర్ స్వహతః పడిపోగా, ఆసుపత్రిలో చేర్పించారు స్థానిక అధికారులు, ప్రజా సంఘాల కార్యకర్తలు ధాన్యం బట్టలు డబ్బు విరాళాలు వసూలుచేసి, అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందజేశారు.

శంకరపల్లి మార్కెటింగ్ సొసైటి డైరెక్టర్ల ఎన్నిక

(ఆంధ్రభూమి విలేకరి)

శంకరపల్లి, అక్టోబర్ 7

శంకరపల్లి మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటి సమావేశం గత నెల 27వ తేదిన శ్రీ బి. నారాయణరెడ్డి అధ్యక్షతను జరిగినది

వార్షిక నివేదికను అకౌంటెంట్ శ్రీ డి. లక్ష్మీనర్సయ్య చదివారు.

వరపతి సంఘాలనుండి క్రిందివిధంగా డైరక్టర్లను ఎన్నుకొన్నారు, శ్రీ బి. నారాయణరెడ్డి, శ్రీ వి. శివకోటి రావు శ్రీ డి. రాంరెడ్డి, శ్రీ కె ముల్లారెడ్డి, శ్రీ చండీశ్వరప్ప శ్రీ లక్ష్మీకాంతరెడ్డి హరిలక్ష్మారెడ్డి.

వ్యవసాయదార్ల ప్రతినిధులుగా శ్రీ లక్ష్మారెడ్డి (శుక్లారం), శ్రీ బి మాణయ్యలను ఎన్నుకున్నారు.

శ్రీ కె సత్యనారాయణరెడ్డి బాంకు ప్రతినిధిగా శ్రీ వి. రాములు గ్రామ పంచాయితీ ప్రతినిధిగా ఎన్నికైనారు.

శంకరపల్లి గృహ నిర్మాణ సంఘం

నూతన కార్యవర్గ ఎన్నిక

శంకరపల్లి, అక్టోబర్ 7

శంకరపల్లిలో ఈ నెల 2వ తేదీ ఆదర్శ సహకార గృహ నిర్మాణ సంఘ సమావేశంలో దిగువ పేర్కొన్నవారు కార్యవర్గానికి ఎన్నికైనారు.

శ్రీయుతులు యస్. ప్రేమయ్య (అధ్యక్షుడు) వై. పాండురంగం (ఉపాధ్యక్షుడు) యం, రామలింగం (కార్యదర్శి) బి. నారాయణ రెడ్డి యం. చంద్రమౌళి యం. శరభప్ప- కె. శ్రీరాములు (సభ్యులు.)

బంగారంపై మోజు తగ్గించుకోవాలి

మహిళలకు శ్రీమతి లక్ష్మీమీనన్ సలహా

బొంబాయి అక్టోబర్ 7 యు ఎన్, ఐ

బంగారం కోసం సొమ్మును పెట్టుబడి చేసే పద్ధతిని విరమించాలని దేశంలోని స్త్రీలందరు ప్రచారం చేయాలని కేంద్ర విదేశాంగమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ యిక్కడి ఉద్బోధించారు.

భారత దేశంలో ప్రజలు తమ ద్రవ్యాన్ని బంగారం కొనటానికి వినియోగించటంకంటె, పరిశ్రమలకు లేక ప్రభుత్వ సెక్యూరిటీలకు పెట్టుబడి యివ్వటంవల్ల ధనాన్ని నిలవచేయ కలుగుతారని ఆమె అన్నారు.

మన సంప్రదాయసిద్ధమైన జీవిత మార్గాని విసర్జించకపోతే మనం ఎక్కువ అభివృద్ధి పొందలేము. దేశీయావసరములు అత్యంత ప్రధానమైనవి

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక విభాగమైన మహిళామండల్ అంతర్జాతీయ మహిళాసమావేశంలో మాట్లాడుతూ, కేంద్రమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ పై విధంగా చెప్పారు.

తిన్నంచిన ప్రాచీన సాంప్రదాయాలను విసర్జించిన పిమ్మటనే, అభివృద్ధి చెందిన దేశాలు ప్రగతిమార్గంలో పురోగమించగలిగినవి మనం కూడా ఈ మార్గాన్ని అనుసరిస్తేగాని సుఖప్రదమైన భవిష్యత్తును దర్శించలేము.

సరియైన సమాజ నిర్మాణంవల్ల మహిళలు శ్రద్ధ వహించాలని శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రబోధించారు దుష్ప్రవర్తనను తొలగించటంవల్ల, విశేషసంతమైన యోచనవల్ల, నిర్దుష్ట సమాజస్థాపన సాధ్యమౌతుంది. నైతిక విలువలకు అర్థమైన ప్రాధాన్యతను యివ్వాలని కేంద్రమంత్రిణి చెప్పారు.

బాపట్లలో మశూచి నివారణ వారోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

బాపట్ల, అక్టోబర్ 7

బాపట్ల పంచాయతి సమితి కార్యాలయం ఆవరణలో సమితి అధ్యక్షుడు శ్రీ పేకు మద్దు మశూచి నివారణ వారోత్సవాలను ప్రారంభిస్తూ, ప్రపంచంలోని అన్ని దేశాలకంటే మన దేశంలోనే అంధుల సంఖ్య అత్యధికంగా ఉన్నదనీ, అంధత్వానికి మశూచి ముఖ్య కారణమనీ అందుచే ప్రతి ఒక్కరూ మశూచి రాకుండా కాపాడుకోవలెనని చెప్పారు. సామూహిక టీకాల కార్యక్రమాన్ని వివరించారు.

బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు శ్రీ వై. శివరామకృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

పుదుచ్చేరి లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ గెలుపు

పుదుచ్చేరి, అక్టోబర్ 7 (పి టి ఐ.)

కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి యిటీవల కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టము ననుసరించి లభించినట్టి లోక్ సభా స్థానమును కాంగ్రెసు కైవసపుకున్నది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వైతిలింగం, తన ప్రత్యర్థియైన శ్రీమతి సరస్వతి సుబ్బయ్యను (కమ్యూనిస్టు సహకారం పొందిన పీపిల్స్ ఫ్రంటు అభ్యర్థి) 85,660 ఓటలతో ఓడించారు పాండుచెర్రి శాసనసభలో, మాహె, యానాం ప్రాంతాలకు కలిపిలోక్ సభకు జరిగిన ఎన్నికలలో ఇది మొదటి ఎన్నిక అక్టోబర్ నెల 4వ తేదీనాడు పోలింగు జరిగింది.

ఈ ఉపయం ప్రకటించే ఓట్ల లెక్కింపు రాత్రి పది గంటలకు పూర్తి కాగానే ఫలితాలు ప్రకటించారు

ఈ ప్రాంతంలో కొంతకాలం క్రితం జరిగిన రాజ్యసభ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందారు.

కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి మొత్తం ఓటరు ఖ్యా 2,05 084 పోలైన ఓటలు 1,54 516 శ్రీ వైతిలింగం (కాంగ్రెసు 92,477 శ్రీమతి సరస్వతి సుబ్బయ్య (పీపిల్స్ ఫ్రంటు) 56,817 శ్రీమతి ఎస్. రామలింగం (ఇండి పెండెంటు) 1,010 చెల్లని ఓట్లు 4 212.

బాపట్ల పంచాయతి సమితి స్థాయిసంఘ సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

బాపట్ల, అక్టోబర్ 7

ఇటీవల జరిగిన బాపట్ల పంచాయతి సమితి స్థాయి సంఘ సమావేశంలో 1962-63 సంవత్సరంలో జాతీయ వికాస నిధులనుండి షెడ్యూలు తరగతుల పంచాయతీలకు 33 శాతం మాత్రమే ఖర్చు కావడినటుల తెలియజేయబడింది.

సారాయినిదొంగతనంగా తీసుకొని వెళ్ళిన నేరస్థునకు 6 నెలలు శిక్ష

గుంటూరు, అక్టోబర్ 7 (ఎ.ఎన్.ఎస్)

ప్రిన్సిపల్ జుడీషియల్ రెండవ తరగతి మేజిస్ట్రేటు శ్రీ భాస్కరన్, అక్టోబర్ మూడవ తేదీనాడు, షేక్ జాకిం దొంగతనంగా సారాయిని తిమ్మబొట్ల వెళ్ళిన నేరానికి ఆరునెలలు కఠిన శిక్షవిధించారు.

ఇక్కడికి 13 మైళ్ళ దూరంలో ఉన్న ఓబుల నాయుడు బారె నుండి, ఒక రబ్బర్ మోటారు ట్యూబులో అరుగ్యాలనుల సారాయిని నింపి గోనె సంచిలో తిమ్మకోని వస్తూండగా ముద్దాయిని ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. ఎ. ఖాదర్ అరెస్టు చేశారు.

సిరిపురంలో గాంధీ జయంతి

వైరా, అక్టోబరు 7

సిరిపురం (కనకగిరిలో పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీ సుదర్శన శాస్త్రి గారి వి గాంధీ జయంతి దిగ్విజయంగా జరిగింది. పిల్లలచే ప్రభాత్ ఫేరి జరిపించి గ్రామ వారికుధ్యాన్ని గురించి, గాంధీజీ జీవితంలోని ముఖ్య ఘట్టముల గురించి తెలిపారు.

తరువాత హరిజన వాడలో పారిశుద్ధ్య కార్యక్రమం అమలు జరిపారు.

జోగిపేటలోహమాలిరేట్లు హెచ్చింపు

(ఆంధ్రభూమి విలేకరి)

జోగిపేట అక్టోబర్ 7

జోగిపేటలో హమాలిసంఘం స్థాపించినది మొదలు హమాలి రేట్లు పెరగవలెనని కృషిచేసిన ఫలితంగా ఈ నెల 4 వ తేదీనుండి జోగిపేట మార్కెట్ లోకి వచ్చే సరుకులపై హమాలి రేటు పదకొండు నయాపైసలనుండి పన్నెండు నయాపైసలకు హెచ్చించినట్టు ప్రకటించారు. ఈ చర్యవల్ల హమాలీలు ఆనందం ప్రకటించారు.

వైరా బట్టలవర్తక సంఘం

వైరా, అక్టోబర్ 7

ఖమ్మం జిల్లా వైరా బట్టల వర్తకులు శ్రీ లగడపాటి లక్ష్మీనర్సయ్య అధ్యక్షతను నిన్న సమావేశమై మాకవ సంవత్సరానికి శ్రీ పూరకొండ వీరప్పను అధ్యక్షులుగాను, శ్రీ యండ్రపూడి రామచంద్రరావును కార్యదర్శిగాను మరి నల్గురితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అనంతరం కార్యాలయంనద మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రాజ వాగభూషణం శెండాను ప్రతిష్టించిరి.

చౌడిపాలెంలో ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

బాపట్ల అక్టోబర్ 7

బాపట్ల పంచాయతి సమితిలోనిచౌడిపాలెంలో ప్రాథమిక విద్యా పాఠశాల నొకదానిని ప్రారంభిస్తూ సమితి అధ్యక్షుడు శ్రీ పెకుమద్దు అభివృద్ధికార్యక్రమాలో గ్రామంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని, యిపుడు ప్రారంభించబడ్డ యీ పాఠశాలకు యీ పంచవత్సరాంతంలోగా శాశ్వత భవనాని నిర్మించాలని పర్యాట్లు చేసుకోవాలని ప్రజలను ఉద్బోధించారు. బ్లాకు డెవెలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వై. శివరామ కృష్ణయ్య ప్రసంగిస్తూ యీ పాఠశాలను త్వరలోనే మరో పెద్ద ఉన్నతపాఠశాలగా మార్చేందుకు ప్రజలు కృషి చేయగలరనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు సమితి విద్యాధికారి ప్రారంభ విద్య ఆవశ్యకతనువివరించారు. అనగణమన గీతాలాపనతో కార్యక్రమం జయప్రదంగా ముగించబడింది.

గుంటూరులో మునిసిపల్ ఎన్నికల తేదీలు

గుంటూరు, అక్టోబర్ 7 (ఎ ఎన్. ఎస్.

మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్, ఎన్నికల అధికారి శ్రీ మహ్మదీ బషీర్ అహమ్మద్ స్థానిక మునిసిపల్ ఎన్నికలకు ఈ దిగువ పేర్కొనిన తేదీలు ప్రకటించారు నామినేషన్ల దాఖలు అక్టోబర్ 9; నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 14, డిపాజిట్ తో కూడా నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 16; డిపాజిట్ లేకుండా అక్టోబర్ 24; అవసరమైన నామినేషన్ల ప్రకటన (అపీలులేని సందర్భంలో) అక్టోబర్ 18, అపీలు ఉన్న సందర్భంలో అక్టోబర్ 22, పోలింగు తేది నవంబరు 6 ఓట్ల లెక్కింపు నవంబర్ 7.

ములుకనూరు రూరల్ బ్యాంకు కార్యవర్గం ఎన్నిక

ములుకనూరు, అక్టోబర్ 7

కరీంనగర్ జిల్లా ములుకనూరు గ్రామీణ సహకార బ్యాంకు ఆరవ మహాసభ గత నెల 22వ తేదీ శ్రీ ఎ. కె. విశ్వనాథరెడ్డి అధ్యక్షతన జరిగినది

బ్యాంకు కార్యదర్శి శ్రీ వి. చంద్రయ్య, నివేదికను సమర్పించారు

రైతులకు సకాలంలో ఎరువులు అందించుటకు వీలుగా వంగర గోపాలపురం, కొత్తకొండ ములుకనూరు గ్రామాలలో ఎరువుల డిపోలు పెట్టి బాలుగున్నర లక్షల విలువదగిన ఎరువులు ఇతర వరికరాలను రైతులకు సరఫరా చేయుటయేకాక, కమీషన్ పైన 42 కరెంటు మోటార్లను, 8 ఆయిల్ ఇంజనులను రైతులకు సరఫరా చేసినట్టు నివేదికలో పేర్కొన్నారు.

తరువాత జరిగిన ఎన్నికలలో 1968-65 సంవత్సరాలకు శ్రీయుతులు ఎ కె. విశ్వనాథరెడ్డి అధ్యక్షుడుగా, వి. చంద్రశేఖరరావు, ఉపాధ్యక్షుడుగా ఎ. రాజారెడ్డి కోశాధికారిగా. డి. వెంకట్రావు ఎ. వర్సింహారెడ్డి, చి రామన్న వి. మాధవరావు, వి వర్సింహాస్వామి భూపతి రుద్రయ్య, రాజ చంటిరెడ్డి, బిళ్ల ఆదిరెడ్డి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

రైల్వేఅకౌంట్స్ ఆఫీసులో ప్రమోషన్లపై సిబ్బంది రిట్ కొట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 7

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డెప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ కార్యాలయంలో కాంట్రాక్టు అనవసరాలను పురస్కరించుకొని అదనపు ఉద్యోగులను నియమించే పద్ధతిని అమలు పరచకుండా డెప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌ను ఆదేశించాలని కోరుతూ ఆ కార్యాలయానికి చెందిన కొందరు క్లర్కులు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 4వ తేదీ తోసిపుచ్చారు.

ఒకటవ గేడు క్లర్కు ఉద్యోగుల సంఖ్యను రైల్వేబోర్డు ఇరవై రెండు సంవత్సరాలనుండి 40 శాతానికి హెచ్చించి రెండవ గ్రేడులో తగిన అర్హతలుగల క్లర్కులకు 1956వ సంవత్సర ఏప్రిల్ ఒకటవ తేదీనుండి మొదటి గ్రేడుకు ప్రమోషన్ ఇవ్వాలని ఆదేశించింది. ప్రమోషన్‌కు తగిన అర్హతలు కలిగినక్లర్కులు తగినంతమంది లేనందున 1956 ఏప్రిల్ నవంబర్ నెలలలోను, 1957 మే, డిసెంబర్ నెలలలోను నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి ప్రమోషన్ ఇవ్వాలని కూడా రైల్వేబోర్డు ఆదేశించింది.

1956 ఏప్రిల్, నవంబర్ నెలలలో నిర్వహించిన పరీక్షలలో కొందరు జూనియర్లు ఉత్తీర్ణులై, పై గ్రేడుకు ప్రమోషన్ పొందిన ఫలితంగా, ఆ తర్వాత సంవత్సరంలో నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైన సీనియర్లు అనేకమందికి ప్రమోషన్ లభించలేదు. సీనియర్లకు కలిగిన అసౌకర్యాన్ని తొలగించి, వారి ప్రమోషన్‌కు అవకాశాలుకల్పించే నిమిత్తం పరీక్షలలో ఉత్తీర్ణులైన సీనియర్ల సంఖ్యకు సమానమైన సంఖ్యలో ఒకటవ గ్రేడు క్లర్కు ఉద్యోగాలను అదనంగా సృష్టించవలసినదిగా రైల్వేబోర్డు ఉత్తరువులు ఇచ్చింది. 1957 డిసెంబరు నెలాఖరు కల్లా అర్హతలు పొందిన 254 మంది ప్రమోషన్లకు ఆ విధంగా జనరల్ మేనేజరు ఉద్యోగాలు కల్పించారు.

ఉద్యోగాల కల్పనవల్ల తమ సీనియారిటికి భంగం కలుగుతుందని 1957 డిసెంబర్ పరీక్షల అనంతరం అర్హతలు పొందిన వారు వాదించారు.

1957 అక్టోబరువరకూ అర్హతలు పొందడానికి అవకాశాలు కల్పించినా అర్హులు యోగ్యతపరచుకో లేక పోయారు. కాబట్టి ప్రమోషనుల విషయంలో సమానావకాశాలు కల్పించలేనికారణాన పరీక్షాదని పేర్కొంటూ [illegible] రిట్ పిటిషన్ [illegible] తోసిపుచ్చారు.

పిటిషనర్లకు తరుపున [illegible] సుబ్బారాయుడు [illegible] వెంకటరామశాస్త్రి ప్రథమ ప్రతివాది తరుపున శ్రీ ఆర్. రాఘవన్, ఇతర ప్రతివాదుల తరుపున శ్రీయుతులు కె. వి. రఘుభాధరెడ్డి బి బాలముకుందా రెడ్డి, టి వేణుగోపాల రెడ్డి, బి. రాజగోపాలరెడ్డి వాదించారు.

షంషాబాద్ గాంధీ స్మారక గ్రంథాలయ వార్షికోత్సవం

షంషాబాద్, అక్టోబర్ 7

షంషాబాద్‌లో ఈ నెల 2వ తేదీ గాంధీ స్మారక గ్రంథాలయం వార్షికోత్సవమునకు జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ మామిడి భోజిరెడ్డి అధ్యక్షత వహించారు గ్రంథాలయం అధ్యక్షుడు లక్ష్మీకాంతారావు స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ అయిలయ్య పాపయ్య వార్షిక నివేదికను సమర్పించి, గ్రామస్థుల సహకారమునకు కృతజ్ఞతలు ప్రకటించారు.

తర్వాత కుమారి దీపమ్మ శ్రీ బాపిరెడ్డి ఆధ్వర్యమున సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించింది శ్రీ దయానంద రెడ్డి వందన సమర్పణ చేసారు.

బోధన్ చేనేత సహకార సంఘ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 7

బోధన్ చేనేతసహకార సంఘ నవమ వార్షికోత్సవం సెప్టెంబర్ 30 న జరిగిన సంఘ అధ్యక్షులు శ్రీ పండిత శివలింగం అధ్యక్షతన జరిగింది. బోధన్ శాసన సభ్యులు డాక్టర్ కె వి రెడ్డి ప్రారంభోత్సవం జరిపినారు శ్రీ దాసు హనుమాన్లు (కార్యదర్శి) 1967-68 సంవత్సరపు వార్షిక నివేదిక చదివి వినిపించారు. మహాసభ వారు ఏకగ్రీవముగా ఆమోదించిరి. మరియు ఆదాయవ్యయముల అంచనా, బడ్జెటు 1968-64 రాబోవు సంవత్సరమును కూడా మహాసభ వారు ఆమోదించినారు.

నూతన కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిపి క్రింది వారు యేన్నుకొనబడిరి

అధ్యక్షులు:- శ్రీ పండిత శివలింగం (బోధన్) ఉపాధ్యక్షులు:- శ్రీ మామిడి [illegible]య్య (రుద్రూరు) కార్యదర్శి:- శ్రీ దాస హనుమాన్లు (రుద్రూరు) కోశాధికారి:- శ్రీ మాసిని పాయన్న (బోధన్).

నిజామాబాద్ జిల్లాలో మద్యనిషేధమండలి స్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 7

డిసెంబరు 21, 22 తేదీలలో హైదరాబాదులో జరిగే "అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల రెండవ సమ్మేళనం" పురస్కరించుకొని అక్టోబర్ 1వ తేదిన సర్వోదయ సంఘం కార్యాలయంలో. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చౌటపల్లి హన్మంతరెడ్డి అధ్యక్షతలో కార్యకర్తల సమావేశము జరిగినది.

ఈ దిగువ వారిలో జిల్లా మద్యనిషేధ మండలిని యేర్పాటు చేసారు.

అధ్యక్షుడు: శ్రీ యస్. యల్. శ్రీ కార్యదర్శి: శ్రీ యూసఫ్ షాఖాన్ సభ్యులు: శ్రీయుతులు రంగారెడ్డి; జి నారాయణరెడ్డి; పల్లాశంకరరావు; డాక్టర్ వలుపెన్ సయ్యద్ యూసుఫ్ బజారాం; దుర్గారెడ్డి, కె. రామస్వామి; చౌటపల్లి హన్మంతరెడ్డి.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ యం సూర్యారావు అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమాన్ని వివరించారు.

ఈనాటి
ఉత్తమ విలువైన
టీ

మూడిస్ టీ
వల్ల
మీ సొమ్ముకు తగిన విలువ లభించును



ఓహో! ఇది హుషారైన హాయి గొలుపుతుంది! లైఫ్‌బాయ్ సబ్బులో స్నానం. లైఫ్‌బాయ్! మురికిలోగం క్రిములను తరిగిస్తుంది. లైఫ్‌బాయ్ వల్ల కుటుంబములో అందరి క్షేమం...ఆరోగ్యసంతస్థం!

ఎక్కడ
లైఫ్‌బాయ్ ఉన్నదో
అక్కడ ఆరోగ్యమున్నది

L 38-83 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

కాశ్మీర్ నేషనల్ కన్ఫరెన్స్‌కుమాత్రమే కాంగ్రెస్ ప్రోత్సాహం

మరొకసంస్థకు ప్రోత్సాహమివ్వబోవని బక్షీగులాం మహమద్‌కు నెహ్రూ లేఖ

శ్రీనగర్ అక్టోబర్ 7

కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌ను తప్పమరి ఏ ఇతరసంస్థను భారత జాతీయ కాంగ్రెస్ ప్రోత్సహించలేదని ప్రధాని నెహ్రూ శ్రీ బక్షీగులాం మహమద్‌కు ఒక లేఖద్వారా తెలియచేసారు.

కాశ్మీర్‌లో ఏదైనా ఒకసంస్థ ఒకవేళ జాతీయ కాంగ్రెస్ అని పేరుపెట్టుకున్నప్పటికి ఆసంస్థను ప్రోత్సహించబోమని తెలుపుతూ శ్రీ నెహ్రూ ఇటీవల బక్షీకి ఒకలేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది కాశ్మీర్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుర్షి ఇటీవల మ ఇద్దరితోసహా తనను కలుసుకున్నారని, వేషనల్ కాన్ఫరెన్స్‌లో భారత జాతీయకాంగ్రెస్ సాహచర్యాన్ని తను ఆయనకు వివరించానని శ్రీ నెహ్రూ ఈ లేఖలో వ్రాసారు.

సిరిల్ అదౌలా న్యూయార్క్ రాక

సమితిదళాలను కాంగోలో నిలిపి ఉంచాలని కోరుతున్నట్టు ప్రకటన

న్యూయార్క్ అక్టోబర్ 7 (ఎ.పి)

కాంగోనుండి ఐక్యరాజ్య సమితి సైనిక దళాలను ఉపసంహరించకుండా మరికొంతకాలం నిలపవలసి వచ్చినందుకు ఉద్దేశంగా కాంగో ప్రధాని సిరిల్ అదౌలా గత శనివారం యిక్కడికి వచ్చారు.

రోమ్‌నుండి ఇక్కడికి రాగానే బిడిల్ పీల్డ్ విమానాశ్రయంలో ఒక ప్రకటన చేస్తూ రక్షణదృష్ట్యాపే గాక సాంకేతిక సహాయందృష్ట్యాకూడా సమితిదళాలు కాంగోలో తమ కార్యవిధులను చివరి దాకా నిర్వర్తించాలని కాంగో కాంక్షిస్తున్నదని ఆయన అన్నారు.

కాంగో అశయాలను, ఉద్దేశాలను ఐక్యరాజ్యసమితి అవగాహనచేసుకొనగలదని ఆయన తన విశ్వాసాన్ని ప్రకటించారు.

జనరల్ అసెంబ్లీలో సాగుతున్న చర్చలను, ముఖ్యంగా వలసతత్వ కమ్యూనిజంపై సాగుతున్న చర్చలను వినడం తనకు తన ప్రభుత్వానికి ఉపయోగకారి కాగలదని కూడా ఆయన అన్నారు.

అమెరికాలో ఒకవారం రోజులపాటు ఉండగలనని ఆయన ప్రకటించారు.

సోషలిస్టు నాయకునితో చర్చలకు బెన్ బెల్లా నిరాకరణ

అల్జీర్స్ అక్టోబర్ 7

సోషలిస్టు దళపతి (ఫ్రంటు) నాయకుడు శ్రీ హొసాయిన్ ఐత్ అహమద్‌తో తాను సంధిదేవే విషయం ప్రసంగించ దలచలేదని యిమ్యాళ రాత్రి అల్జీరియా ప్రెసిడెంటు శ్రీ అహమ్మద్ బెన్ బెల్లా చెప్పారు. తూర్పు అల్జీర్స్‌లోని కాబిలియ పర్వతాలలో శ్రీ బెన్ బెల్లాపై దాడి జరిపిన అయన తిరుగుబాటుదారు.

పారిస్‌లో వామపక్ష దినపత్రిక "లిబరేషన్" సంపాదకుడు శ్రీ క్లాడ్ ఈసియర్‌తో అల్జీరియా వాయకుడు ఇంటర్వ్యూ చేస్తూ యిలా చెప్పారు

"శ్రీ ఐత్ అహమ్మద్‌తో సంధి విషయం ప్రస్తావించే ప్రసక్తి లేదు." మరొకచోట జరిగిన ఇంటర్వ్యూలో "శ్రీ ఐత్ అహమ్మద్ పాహినికుడు" అని శ్రీ బెన్ బెల్లా వివరించారు.

"మేము ఈ సమస్యను కాంగో యుతంగా పరిష్కరించుకోవాలనుకుంటున్నాము. కాని మేము దీనిని పరిష్కరిస్తాము"

కాబిలియలోని తిరుగుబాటు ఉద్యమపట్ల బెన్ బెలా ప్రభుత్వం కఠినధోరణిలో వున్నట్టు పరిశీలకులు భావిస్తున్నారు ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితిలో ప్రభుత్వం సైనికదళాల సమీకరణపట్ల శ్రద్ధ వహిస్తోంది.

కాబిలియ ప్రాంతచుట్టూ ప్రభుత్వ దళాలు మోహరించి ఉన్నవని, సైనిక దళాలకు సహాయగా పోలీసు బలగాలు కూడా అక్కడికి చేరుతున్నవని ఇవ్వాళ రాత్రి సూచించారు.

యస్. బి. గిరి రష్యా పర్యటన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 7

నిజామాబాద్ ఫాక్టరీ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ యస్. బి. గిరి సోవియెట్ ప్రభుత్వ ఆహ్వానంపై రష్యా సందర్శించటకు వచ్చే వారం బయలుదేరి వెళ్లనున్నారు శ్రీ గిరి నెల రోజులు రష్యాలో నుండి "అక్టోబర్ రెవల్యూషన్ డే" ఉత్సవాలు కూడా హాజరౌతారు. శ్రీ గిరి ఇతర గా అమెరికా, పెక్కు యూరప్ దేశాలను సందర్శించారు.

బ్రిటన్ నూతననాయకత్వ సమస్యపై మాక్మిలన్, హోమ్ సమాలోచనలు

లండన్, అక్టోబర్ 7 రాయిటర్

ఒకవైపు మాక్మిలన్ పదవీచ్యుతుడు కావాలని ప్రతిపక్ష ప్రచారోద్యమం మరోవైపు ప్రధాని అనుకూలవర్గం ఎదురు ప్రచారం ముమ్మరంగా సాగుతున్న వాతావరణంలో ప్రధాని, లార్డ్ హోమ్ నిన్నరాత్రి అనేక సమస్యలపై ఇష్టాగోష్ఠి జరుపుకొన్నారు.

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొనడానికి తన న్యూయార్క్ పర్యటనను గూర్చి హోమ్ ప్రధానికి వివరించారని అధికారవర్గాలు చెబుతున్నారు కాని, రాయకత్వం సమస్యపై మాక్మిలన్ తన విదేశాంగ మంత్రి సలహాలు కోరినట్లు తెలియదు.

మాక్మిలన్‌కు విశ్వాస పాత్రుడైన వ్యక్తి లార్డ్ హోమే ఒక్కరేనని రాజకీయ వర్గాల వారు అభిప్రాయపడుతున్నారు.

ప్రాక్పశ్చిమ దేశాలమధ్య ఉద్రిక్తత సడలింపు, సమ్మెడి అణ్వస్త్ర దళాల గురించి లార్డ్ హోమ్ మాక్మిలన్‌తో చర్చించినట్టు ఏ పి వార్తా సంస్థ తెలుపుతున్నది.

న్యూయార్క్‌లో రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికో, అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, ప్రెసిడెంటు కెన్నెడీతో చర్చలు జరిపిన అనంతరం లార్డ్ హోమే నిన్న సాయంత్రమే ఇక్కడికి తిరిగి వచ్చారు

ప్రధాని మాక్మిలన్‌తో ఆయన యే ఏ విషయాలపై చర్చించినదీ ఇదమిత్థంగా తెలియలేదు

బ్రిటిష్ కన్జర్వేటివ్ పార్టీ వారికి సమావేశంలో చేయవలసిన ప్రసంగాన్ని సిద్ధం చేసుకోవడంలో మాక్మిలన్ ప్రస్తుతం నిమగ్నుడై ఉన్నారు

బ్లాక్‌పూల్‌లో జరుగనున్న పార్టీ వార్షిక సమావేశంలో మాక్మిలన్ తన పార్టీ నాయకత్వానికి సంబంధించి మూడవ ప్రాయంగా ప్రకటన చేసే అవకాశాలున్నాయి

లార్డ్ హోమ్ న్యూయార్క్‌లో జరిపిన చర్చల ప్రభావం మాక్మిలన్ ప్రసంగంపైన కన్పించకతప్పదు.

బ్రిటన్ విదేశాంగ మంత్రి కాస్టింగ్టన్ నుండి బయల్దేరడానికి ముందుఒక ప్రకటన చేస్తూ ఇదివరకటికంటే ఇప్పుడు అంతర్జాతీయ రంగం మెరుగుగాను, ఆశావహంగాను ఉన్నదని అన్నారు.

అంతర్జాతీయ రంగంలో ప్రాక్పశ్చిమ దేశాలలో ఉద్రిక్తత సడలింపులో తాను నిర్వహించిన పాత్ర కూడ ఉందని చెప్పుకోవడానికి మాక్మిలన్‌కు అవకాశమేర్పడుతుంది.

ఆలిండియాఅగ్రికల్చరల్ సర్వీసు ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వ సమ్మతి

హైదరాబాద్, అక్టోబర్ 7

ఆలిండియా అగ్రికల్చరల్ సర్వీసు నిబంధనలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనే కేంద్ర ప్రతిపాదనను ఆంధ్రమంత్రి వర్గం అంగీకరించినట్టు తెలుస్తున్నది.

కొలంబో ప్రతిపాదనలు చైనా ఆమోదించితీరాలి

పశ్చిమ బెంగాల్ శాంతి సమావేశంలో తీర్మానం

కలకత్తా, అక్టోబర్ 7 (పి టి ఐ)

ఇండియా-చైనా సరిహద్దునిశాంతంలో శాంతియుత పరిష్కారం అన్వేషించే నిమిత్తం కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించేటట్టు చేయటానికి ఐక్యరాజ్య సమితి సైనిక దళాలు ఉపసంహరించకుండా మరికొంతకాలం నిలపవలసి వచ్చినందుకు ఉద్దేశంగా కాంగో ప్రధాని సిరిల్ అదౌలా గత శనివారం యిక్కడికి వచ్చారు.

రోమ్‌నుండి ఇక్కడికి రాగానే బిడిల్ పీల్డ్ విమానాశ్రయంలో ఒక ప్రకటన చేస్తూ రక్షణదృష్ట్యాపే గాక సాంకేతిక సహాయందృష్ట్యాకూడా సమితిదళాలు కాంగోలో తమ కార్యవిధులను చివరి దాకా నిర్వర్తించాలని కాంగో కాంక్షిస్తున్నదని ఆయన అన్నారు.

కాంగో అశయాలను, ఉద్దేశాలను ఐక్యరాజ్యసమితి అవగాహనచేసుకొనగలదని ఆయన తన విశ్వాసాన్ని ప్రకటించారు.

జనరల్ అసెంబ్లీలో సాగుతున్న చర్చలను, ముఖ్యంగా వలసతత్వ కమ్యూనిజంపై సాగుతున్న చర్చలను వినడం తనకు తన ప్రభుత్వానికి ఉపయోగకారి కాగలదని కూడా ఆయన అన్నారు.

ఇండియా ఉత్తర సరిహద్దులోని అన్నిక్షత్రత్వభేదాలు అంతమొందించటానికి చైనా కొలంబో ప్రతిపాదనలను ఆమోదించేనిమిత్తం ఒత్తిడి తీసుకొనిరావటానికి ఆసియా, ఆఫ్రికాలలోని శాంతికాముక దేశాలన్ని కోర్చుకొనాలనికోరుతూ పై సమావేశంలో తీర్మానించారు భారత దేశంపై చైనా జరిపిన దాడి భారత దేశపు ప్రభుత్వమును బెదరించటము మాత్రమే గాక, ఆసియా శాంతి, సమైక్యతలకు భంగం కలిగించింది. కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించకపోవటంవల్ల, భారతముకు ప్రజలకు ఆగ్రహంకలిగిందని పై తీర్మానంలో పేర్కొనబడింది.

ప్రజాస్వామ్య విజయానికి పత్రికా స్వాతంత్ర్యం ప్రధానావసరం

మైసూర్ జిల్లా జర్నలిస్టులసభలో సర్దార్ పణిక్కర్ ప్రసంగం

మదరాసు, అక్టోబర్ 6 (పి టి ఐ)

ప్రజాస్వామ్యం విజయవంతంగా కొనసాగాలంటే పత్రికలకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఉండాలని మైసూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ సర్దార్ కె. యం. పణిక్కర్ పేర్కొన్నారు మైసూర్ జిల్లా జర్నలిస్టుల మూడవవార్షిక మహాసభకు ప్రారంభిస్తూ అన్నారు.

మన దేశంలో పత్రికల సైనిక పరిమాణాలు ఏ దేశానికీకూడా తీసిపోవని ఆయన అన్నారు.

భారత దేశంలోపత్రికల పుట్టుపూర్వోత్తరాల గురించి చెబుతూ పరోక్షరూపంలో ప్రజాస్వామ్యం అభివృద్ధిచెందిన ప్రాంతాలలోనే పత్రికలు అభివృద్ధి చెందాయని, కమ్యూనిజేషన్ల వ్యవస్థ, రాజకీయ స్వాతంత్ర్యం అభివృద్ధి పత్రికల అభివృద్ధికి అధికంగా దోహదం చేసిందని ఆయన అన్నారు. ఈరోజు భారత దేశంలోని పత్రికలు ఒక విధంగా రాజకీయ ప్రజాస్వామ్యాన్ని, ఆధునిక పారిశ్రామికాభ్యున్నతిని ప్రతిబింబిస్తున్నాయని కూడా ఆయన అన్నారు

జాతీయ స్వాతంత్ర్య భావాలకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని నిర్మించడం పత్రికల విధాన ధర్మమని, పత్రికలకు సంపూర్ణ స్వాతంత్ర్యం విమర్శించడానికి సంపూర్ణ స్వేచ్ఛ ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం కొనసాగగలదని శ్రీ పణిక్కర్ అన్నారు. పత్రికల నిర్వహణలో పాటించవలసిన నియమాలు నిబంధనలు ఉండవలసిందేనని, అయితే అవి తమంతట తాము విధించుకొన్నవే అయి ఉండాలని ఆయన అన్నారు.

"పార్టీ" అనే స్థానిక దినపత్రిక సంపాదకుడు శ్రీ అగరం రంగయ్య అధ్యక్షత వహించారు.

మైసూర్ యూనివర్సిటీలో జర్నలిజం డిప్లొమా కోర్సు ప్రారంభించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ఇళ్ళవాటాల కామందు పద్ధతిలో అక్రమాల నివారణకు శాసనం

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (పి టి ఐ.)

ఇళ్ళ కామందులు అక్రమాలకు పాల్పడుతున్నట్టు వాటిలో కామందు పద్ధతినిదుర్వినియోగ పరచకోవడాన్ని అరికట్టే నిమిత్తం శాసనం చేయవలసినదని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రవసతులు,గృహనిర్మాణ పునరావాస కల్పనశాఖ ఆదేశించింది.

మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక శాసనం జారీచేసినది.

ఈ పద్ధతిలో మామూలుగా అనుసరించే అక్రమాలగురించి నగర ప్రజలను హెచ్చరించాలని కేంద్ర మంత్రిత్వశాఖ నగర పర్యుక్యులర్ లో పేర్కొన్నది.

స్వంతానికి కొనుగోలు చేసుకోవే వ్యక్తులకు గాని సహకార సంఘాలకు గాని లేక కంపెనీలకు గాని అమ్మకం చేసేందుకై ఈ పద్ధతి కింద ఒకరిదరు ఇళ్ళు కడతారు. ఈ ఇళ్ళ వాటాలను అమ్మినప్పుడు అవి ఉన్న స్థితిలో లు మాత్రం అమ్మినవారికిందనే ఉంటాయి.

'తిరుపతి చర్చలకు ప్రత్యేకప్రాముఖ్యం లేదు'

కామరాజ్ ప్రకటన

మద్రాస్, అక్టోబర్ 6 (పి.టి.ఐ)

తిరుపతి, మహాబలిపురం చర్చలకు "ప్రత్యేక ప్రాముఖ్యత" ఉన్నదనడం సరికాదని శ్రీ కామరాజ్ నాడార్ నేడు ఇక్కడ అందించారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అతుల్య ఘోష్, శ్రీ కామరాజ్ నాడార్ తిరుపతి, మహాబలిపురాలలో సమావేశమైన విషయం పాఠకులకు విదితమే.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికవిషయం ఎజెండా లో చర్చలలో వచ్చినదా అని ప్రశ్నించగా "మమారు మరో నెలరోజులలో కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక జరగనుండగా సలుగురు కాంగ్రెస్ నాయకులు సమావేశమైన సందర్భంలో అవిషయం చర్చకు రాదని భావిస్తున్నారా" అని ఆయన అన్నారు.

తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశానంతరం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

అన్ని స్థాయిలలోనూ కాంగ్రెస్ వాదులతో సన్నిహిత సంబంధాలు

వాతావరణ పరిశోధన రాకెట్ నమూనా ప్రదర్శన

అలహాబాద్, అక్టోబర్ 6 (పి.టి.ఐ)

ఐక్యరాజ్యసమితి సహకారంతో ఇండియా ప్రయోగించనున్న వాతావరణ పరిశోధక రాకెట్ నమూనాను నేడు ఇక్కడ చూపెట్టారు. "రోదసి పరిశోధనలో అమెరికా విజయాలు" అనే విషయంపై విన్నఇక్కడ ఉపన్యాసం ప్రదర్శన ఏర్పాటయిన సందర్భంలో దీనిని చూపెట్టారు.

అలహాబాద్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటయింది. "రోదసి పరిశోధక పాదనలు"ను ఈ నగరంలో ప్రదర్శిస్తున్నారు. ఉపసంచార శాఖ విభాగం మరి 31 నగరాలలో కూడా ఈ ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుంది. రోదసి పరిశోధక భారత జాతీయ సంఘంవారు ఈ సంచార ప్రదర్శన నిర్వహణ పథకాన్ని రూపొందించారు.

నౌకాదళ సహాయానికై బ్రిటన్‌ను మలేసియా అభ్యర్థించే సూచన

కౌలాలంపూర్, అక్టోబర్ 6 (ఎ. ఎఫ్. పి.)

మలక్కా జలసంధులలో వాణిజ్యానికి అధికమవుతున్న చర్యలను అరికట్టే నిమిత్తం నౌకాదళ సహాయం అందజేయవలసినదని బ్రిటన్‌ను మలేసియా వచ్చే వారం కోరవచ్చని "సన్ డే మెయిల్" పత్రిక నేడు పేర్కొన్నది

బ్రిటిష్ నౌకాదళ ప్రధానాధికారి లార్డ్ కారింగ్టన్ వచ్చేవారం ఇక్కడకు వచ్చిన సమయంలో మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ ఈ అభ్యర్థన చేస్తారని ఈ పత్రిక పేర్కొన్నది వచ్చే శుక్రవారం కాని లేక శనివారం కాని లార్డ్ కారింగ్టన్ ఇక్కడకు వస్తారని భావిస్తున్నారు.

ఏడెన్, సింగపూర్, హాంకాంగ్‌లలో పదకొండు రోజుల పాటు పర్యటన జరిపే నిమిత్తం లార్డ్ కారింగ్టన్ రేపు లండన్‌నుండి బయలు దేరుతారు. కౌలాలంపూర్‌లో వున్న సమయంలో ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్‌తోటి రక్షణ మంత్రి అబ్దుల్ రజాక్‌తోటి చర్చలు జరుపుతారు.

సింగపూర్‌లో ఉండగా బ్రిటిష్ సైనికాధికారులతో ఆయన చర్చలు జరుపుతారని ఈ పత్రిక పేర్కొన్నది.

రస్క్, హోమ్‌లతో గ్రోమికో చర్చలు

మాస్కో అక్టోబరు 6

అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి, శాంతిని కాపాడటానికి సంబంధించిన అనేక ముఖ్యమైన విషయాలపై అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ డీన్ రస్క్‌తోను, బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ లార్డ్ హోమ్‌తోను చర్చలు జరిపానని, రష్యా విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో "ఇజ్ వెస్తియా" పత్రిక ప్రత్యేక విలేకరికి తెలియజేశారు.

మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి ఒప్పంద ఇతర సమస్యల పరిష్కారానికి రాజకీయంగా అనువైన వాతావరణాన్ని కల్పించిందని, ముగ్గురు విదేశాంగమంత్రులు అంగీకరించారని శ్రీ గ్రోమికో తెలియజేశారు.

నిర్మాణసమస్య, నిరాయుధీకరణ అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించే యితర సమస్యలను, విదేశాంగ మంత్రులు చర్చించారని శ్రీ గ్రోమికో అన్నారు.

జాతీయవన్యమృగసంపద ఎందుకు క్షీణిస్తున్నది?

(2వ పేజీ తరువాయి)

అడవులశాఖకు వెళ్లి పెర్మిట్ చెప్పుకోవడం కూడా క్రమే పడియేమైనా పెర్మిట్ తీసుకుంటే వేట విషయంలో వారి స్వేచ్ఛకు ఒక పరిమితి యేర్పడుతుంది ఈ రకం అక్రమ వేట గాళ్ళ వలన వేట మృగాలు బహుళయెక్కువగా నశించి పోగలవు.

అప్పుడప్పుడు అక్రమ వేట సాగి చేవారు

ఈ రకం అక్రమ వేటగాళ్ళు సాధారణంగా పట్టణాలలోనో నగరాలలోనో నివసిస్తూ తమ తీరిక సమయాలను వేటలో గడుపుతారు వేట సూత్రాలను అనుసరిస్తే తుపాకి ప్రకారం వేటాడడానికి వీలు పడదని వివాదం కొన్ని సందర్భాలు కలగవు వున్నన్ని జంతువులు యిప్పుడు లేవు వారు అంగీకరిస్తారు నిమిత్తం అదే గుక్కలో స్పాట్ లైట్ సహాయంతో, తమ జీపు నుంచి ఒక చిరుతపులి నేలా వధించారో వర్ణిస్తారు. పెద్ద పెద్ద పట్టణాలలోను, నగరాలలోను యిట వారు డజన కొలదీ వుంటారు వీరి యిటిగోడలనిండా వీరు వేటాడిన మృగాల తలలు - పూర్తిగా యెదనిండి చర్మాలు వుంటాయి ఇటి ప్రదర్శన వేటమృగాలు అంతగా నశించవుగాని, ఏమైనా వీరు కూడా భయకారకులే

నివారణోపాయం

ఇట్టి అక్రమ వేట నేరాలనుపట్టుకొనడం అడవుల శాఖకు బహుకష్టం కొన్ని ప్రాంతాలలో ఒక నిబంధన ఫారెస్టుగారు పిక్కు చదరపుమైళ్ళ అడవికి బాధ్యత వహిస్తాడు అతని శాఖలో చాలభాగం కలం కొట్టు పనిని గమనించడంతోను అడవుల రక్షణలోను వినియోగమవుతుంది

వేటమృగాల విధ్వంస కాండలో అక్రమ వేటగాళ్ళ శక్తియెటిదో తెలుసుకొని, దానికి తగిన నివారణోపాయాన్ని విధించవలసి వుంటుంది అలవాటయిన అక్రమ వేటగాళ్లు వ్యాయామ వ్యాయములు లేని వ్యాపారస్థులతో కలిసినప్పుడు అధికతమ సంతోషం కలుగుతుంది అట్టి వ్యక్తులు వుపయోగించే ఆయుధాలు పంటల రక్షణ ఉపాకులు, పంటల రక్షణ తుపాకులు జారీని అదుపులోపెట్టి తదితర నిర్బంధాలు కూడా విధించినప్పుడు యీ విధ్వంసకాండ జాలాపు నిల్చిపోగలదు అతరువాత, రక్షించవలసిన పైర్లు లేనప్పుడు యీ తుపాకులను తీసుకొని సైనిక పోలీసులవద్ద పుంచవచ్చును, లేక పంటలరక్షణ తుపాకుల గొట్టాలు పొడుగుతగ్గించి యిచ్చినట్లయితే అటి జంతువులను చంపేశక్తి తగుతుంది కాని అవి అసలు యెందుకు వుద్దేశింపబడినవో అప్రయోజనం నెరవేరుతుంది

అడవిమార్గాలలో క్రాతిక్రు శకటాలు వరకను పూర్తిగా నిషేధించాలి ఈ నిషేధాన్ని అమలుపరచడానికై అడవి మార్గాలు మెయిన్ రోడ్లకు కలిపేచోట గేటు మున్నగునవి నిలిపేస్తాటు చేయాలి. పెర్మిట్ కలవారిని మాత్రమే అడవిలోవారికి వేటాయించిన ప్రాంతాలలో వేటాడుకోనివ్వాలి.

అలవాటయిన అక్రమ వేటగాళ్ళు సాధారణంగా జంతువులు నీరు తాగే ప్రదేశాలలో కూర్చుని చంపుతారు. ఈ విధంగా ఆడమృగాలు, పిల్లలుకూడా నిర్దయగా చంపబడుతున్నవి. వన్యమృగాల మాంసం, తదితర పదార్థాల వ్యాపారాన్ని నిషేధించడ మొక్కటే దీనికి వరైన సమాధానం

ప్రజల ఉపేక్ష

అక్రమ వేటగాని తరువాత ప్రసుత పరిస్థితులకు కారణము ప్రజల ఉపేక్ష అని అంటాను. చాలమందికి వన్యమృగ రక్షణ సమస్యల గురించి తెలియదు, వన్యమృగాలను గురించిఅవగాహన తెలియదు వన్యమృగాల స్వభావం, అలవాట్లు ప్రతి పౌరునికి తెలిసి తీరాలని అనము కాని యీ విషయంలో ప్రజా చైతన్యం మిక్కిలి ముఖ్యం.

ఈమధ్య మన దేశంలో కొన్ని ప్రాంతాలలో మృగాలను వేటాడడం అసాధ్యం, కారణం గ్రామీణులు తమ తమ గ్రామాల గుండాను, పొలాల గుండాను పశికారీలను తుపాకులతో అడవులలోనికి వెళ్ళనివ్వరు కొన్నిచోట్ల అడవి జాతులు మామూలు జాతులపలెకే మచ్చికగా వుండడం వాటెంతో సంతృప్తి నిచ్చినవి. ఇదుకు కారణం గ్రామీణులు ఆ ప్రాంతాలలో పశులను వేటాడనివ్వక పోవటమేకాన్ని ప్రాంతాలలో లెక్కు గుంపులు గుంపులుగా పొలాలలో మేస్తూ వుంటాయి. వాటి వేటను శాశనంగా గ్రామీణులే నిషేధించారు. నెమళ్ళ విషయమూ అంతే కాని దేశంకొన్ని ప్రాంతాలలో ఒకప్పుడు పుష్కలంగా వున్న అవే మృగాలు శాశనం చేయబడినవి. గ్రామీణులు అభ్యంతర పెట్టినటయితే అడవులలో అక్రమ వేట సాధ్యంకాదు. ఈ విధంగా ప్రజలు వన్యమృగ రక్షణకై యె చైనా తోడ్పడవచ్చు

అడవుల క్షీణదశ

వన్యమృగాలు క్రమ గా తగ్గిపోవడానికి అడవుల క్షీణదశ మరొక ప్రత్యక్ష కారణం. విస్తారమైన అరణ్యప్రాంతాలు వ్యవసాయం క్రిందకు వచ్చినవి ఇందువల్ల సహజంగా మృగాలు అడవిలోపలి ప్రదేశాలకు తరిగిపోవలసి వుంటుంది. అక్కడ వాటిని బంటిగా పట్టి చంపడం సులభం. ఎక్కువ ఆహారాన్ని సంపాదించడం అవసరమే. కాని మనజాతియ సంపద అయిన వన్యమృగాల సంరక్షణ కూడా ముఖ్యమే. వాటిని సరైన పద్ధతిలో చూసినటయితే, అవి పెద విదేశ మారకానికి మూలం కాగలవు.

వన్యమృగాల తగ్గుదలకు వ్యాధులు దావానలము మరొక కారణము. వాటి నిరోధానికై తగిన చర్యలు గైకొనవలసి వుంటుంది

వన్యమృగాల తగ్గుదలకు కారణాలు చెప్పాను కనుక, అదృశ్యకాలోయే యీ సంగతిని రక్షించుకోవే మార్గాలను కూడా క్లుప్తంగా చెబుతాను.

మామూలుగా వన్యమృగాల రక్షణకై వన్యమృగాభయారణ్యాలను యేర్పాటు చేయాలి వేటకు ప్రత్యేకమైన ప్రదేశాలను నియమితం చేయాలి గేమ్ రిజర్వులను పద్ధతిని సరళంగాసి వేట పర్మిట్టుపై యెక్కువ రుసుం వసూలు చేయాలి. పూర్తిగా అదృశ్యం కాకోయే గరాల రక్షణకు ఖచ్చితమైన చర్య తీసుకోవడం అవసరముఖ్యం.

భారత దేశమ తటా దా జా పు యిరవై సంవత్సరాల వేట అనుభవగల వారు, దేశంలోని వన్యమృగాలు క్షీణించి పోతున్నవని అనుకుంటున్నారు అది ముఖ్యమైన యీ విషయంలో ప్రజా చైతన్యాన్ని పెల్లుబికి వన్యమృగాల రక్షణకు సంస్థితమైన చర్య గైకొనవలసి వుంది.

కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి భంగం కలుగబోదు

—బక్షీ స్పష్టీకరణ

శ్రీనగర్, అక్టోబర్ 6 (పి టి ఐ)

కాశ్మీర్ సదర్ రియాసత్, ప్రధాని పదవుల పేర్లను గవర్నర్ ముఖ్యమంత్రిగా మార్చడం వలన వారికి గల అధికారాలు తగ్గడం లేదని, రాష్ట్ర శాసనసభ సదర్ రియాసత్‌ను ఎన్నుకోవాలన్న రాజ్యాంగ నిబంధనకు భంగం కూడా కలుగబోదని ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు ప్రకటించారు

కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి హామీ నిస్తున్న భారత రాజ్యాంగ 370 సూత్రానికి ఈ మార్పులు భంగకరం కావని కూడా ఆయన అన్నారు.

370వ సూత్రం ఇండియాలో కాశ్మీర్ విలీనీకరణ హామీకి సంబంధించినదని, ఈ సూత్రాన్ని తొలగించాలని కోరుతున్న వారు కులతత్వ వాదులు జాతి వ్యతిరేకులని ఆయన అన్నారు.

ఈ సూత్రం రాష్ట్రానికి జీవనాడివంటిదని కూడ ఆయన అన్నారు

ప్రస్తుతం కాశ్మీర్ ప్రధానికి ఎట్టి అధికారాలున్నాయో ఆ తరువాత వచ్చే ముఖ్యమంత్రికి కూడా అవే అధికారాలుండగలవని బక్షీ స్పష్టీకరించారు

నేషనల్ కాన్ఫరెన్సు భవిష్యత్తు తన నిష్క్రమణతో పరిసమాప్తి చెందగలదను కోవడం తప్పని కూడ ఆయన అన్నారు నూతనంగా ఏర్పడే మంత్రి వర్గం సంఖ్యపై తే అవకాశాలు లేవనికూడా ఆయన అన్నారు.

పార్టీ పని చేయడం కోసం ఎవరైనా మంత్రి పదవులకు రాజీనామాలు చేయాలో లేవు ప్రకటిస్తానని కూడా బక్షీ తెలిపారు

భారత కమ్యూనిస్టులలో చీలిక: వారి ఎత్తుగడలు

(2వ పేజీ తరువాయి)

వివాదం బహిరంగం కాకపోవచ్చునని, కమ్యూనిస్టు పార్టీలలో విచ్ఛిన్నతను అరికట్టవచ్చునని రష్యా భావించింది. అంతేగాకుండా భారత దేశంలో చైనా వర్గమని చెప్పబడే వర్గం సంఖ్యాబలంలో కాకపోయినా కమ్యూనిస్టు పుర్వమంలో కాలా బలమైన వర్గం. కావున చీలిక వల్ల రష్యావర్గం పతనం కావచ్చు మరో ప్రధానమైన రాజకీయసమస్య ఏమిటంటే భారతదేశంపై చైనా దాడి తర్వాత కమ్యూనిజం వగ్న స్వరూపం భారతీయులు అర్థం చేసుకోవడానికి అవకాశం ఏర్పడింది. రష్యా-చైనా వాదం ఇంత ఉధృత రూపం ధరించకుంటే దాడి కాలంలో సహితం చైనా మనవాచరుడు ఇండియా మామిత్రుడు అన్న రష్యా దాగుడు మూతలు అలాగేసాగి వుండేవి. రష్యా-చైనా వివాదం పరిష్కారమయి వుంటే-చైనా దాడి సందర్భంలో తక్షణం గుర్తించవలసిన విషయంలో వారిని ఖరీ ఎట్లా వుండేదో వూహించడం కష్టమే మీ కాదు. చైనా భారత దేశానికి సుదీర్ఘ సరిహద్దు కలిగివుండి కావున కాలక్రమేణా ఆసియాలో ఇతర కమ్యూనిస్టు పార్టీల వలెనే భారత కమ్యూనిస్టులు చైనాకు అనుకూలంగా మారుదురు; యీ కారణములవలన త్వరపడి చైనా అనుకూలురపై ఏ చర్య తీసుకోవన్నా భారత దేశంలో ఇప్పటి కీడ్చబడుతున్న కమ్యూనిస్టు ప్రతిష్ఠను, పార్టీని రెండు చేసి మరింత పాడుచేస్తుంటం సమంజసం కాదేమోనని రష్యా వర్గం మొదటిలో భావించింది.

* * *

ఇప్పుడికి అది సాధ్యంకాదు; వివాదం విస్తృతమయింది. కమ్యూనిస్టు పార్టీలలో అమీతుమీ తెల్చుకొనడానికి చైనా పూనుకుంది. చైనా చైఖరి ప్రభావం భారత దేశంపై-అంతే కమ్యూనిస్టులపై చాలా బలంగా పని చేస్తుంది చైనా అనుకూల వర్గాలు బెంగాలులో పోటీ, పార్టీని స్థాపించాయి. అతి త్వరితగతిన ఆంధ్ర మలబార్, పంజాబు రాష్ట్రాలే కాకుండా అన్ని రాష్ట్రాలలో మారణహోమ సంబంధాలు చెలరేల్చి సిద్ధాంత చర్చల లేవనెత్తారు, ఆంధ్రలో, బెంగాలీలో, మలబారులో తమిళనాడులో పికెటింగ్ శక్తులు పత్రికల్ని పారంభించారు. చైనా వాదమును చైనా పత్రికలతో సమానంగా భారత దేశంలో ప్రకటిత మవుతున్నాయి. అతి ముఖ్యమైన డాక్యుమెంట్లు పర్యుక్షలు ప్రచురించను రహస్య ప్రచురణాలయాలు చెలరేల్చాను భారత దేశంలో పార్టీని చీల్చేదానికన్నా స్వాధీనం చేసుకోవాలనుకున్

వాణిజ్య భూమి

హైదరాబాద్ షేర్ మార్కెట్‌లో మందకొడితనం

హైదరాబాదు, అక్టోబర్ 7 (పి.టి.ఐ) వారం ప్రారంభం కావడంతో నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి చాలా మందంగాఉంది. పండుగ కొనుబడిలో కాని అమ్మకంలోకాని ఎవరూ ఉత్సాహం చూపకపోవడంతో నేడు ఎటువంటి వ్యాపారం సాగలేదు.

నేటి అరిజార ముగింపు ధరలు:- ఆటమ్‌జాహిమిల్స్ 67.50. డి.సి.ఎం. మిల్స్ 78-00, ఎమ్.ఎ.కె 1-75 సి.సి.ఎల్.క్ 9-00, ఉస్మాన్‌షాహి 45-00, అల్విన్ మెటల్స్ 11-00. కన్‌స్ట్రక్షన్ 31-50, కెమికల్ అండ్ పార్మ్యూటికల్స్ 21-26. కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్ 10-00, ఎథెరో కెమికల్ 4-12 నిజాంసుగర్ 59-10, సికాచెరి 10-40, వజీర్ సుల్తాన్ 32.00 హైదరాబాదు పాటరీస్ 11-20, సిర్‌పూర్ పేపర్ 12-81, తుంగభద్ర ఇండస్ట్రీస్ 8-65, అప్ టెస్టాస్ సిమెంట్ 18-75.

ప్రిఫరెన్స్:— ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 220-00, ఎస్.ఎస్: రైల్వే 6 శాతం 224-00, నిజాంసుగర్ 5 శాతం 24-00, నిజాంసుగర్ 4 శాతం 19-00, సిర్‌పూర్ పేపర్ 6 శాతం 80-55, సిర్‌సిల్క్ 6 శాతం 92-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 95-55.

సెక్యూరిటీస్:— ఎస్.జి.పి.నోట్స్ 2 1/2 శాతం 84-00 వేరుపెనగమానె వాయిదా రేట్లు.

అక్టోబరు — వ్యాపారంలేదు.

డిసెంబరు:— ప్రారంభం 16.61 కనీసం 16 60 ముగింపు. 16 67.

వేరుపెనగ తెలకపిండి:— వ్యాపారం లేదు.

రేడి రేట్లు—: అముదాలు 61.00 అముదం 12.75 వేరుపెనగ 85.00, వేరుపెనగ నూనె 18.75 వేరుపెనగ తెలకపిండి 25 00.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

ఈ వారం స్టాక్ ఎక్స్ఛేంజ్ మందంగా ప్రారంభమైంది

వాయిదా పట్టికలో నేటి ముగింపు ధరలు:- దక్కన్ సుగర్స్ 10-50, బూమాంచెస్ 2-67, కోల్చిర్ మల్ బార్స్ 6-10, కన్‌సాలిడేటెడ్ కాఫీ 19-40, పెర్రియకరమలై 3-68, అశ్మి 136 మధుర 32-55, ప్రేటెడ్ పాక్ ఇండియా విస్కోస్ 134 తిరుపాన్నూర్ రేయన్స్ 25-75. ప్రేటెడ్ అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-10, ఆశోక్ లేల్యాండ్ 7-45, ప్రేటెడ్ దాల్మియా సిమెంట్స్ 12-70; ఇండియా సిమెంట్స్ 5 75; ప్రేటెడ్ మెట్టూరు కెమికల్స్ 13-00.

సెక్యూరిటీస్:- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బుడ్డాలు-4 1/2 శాతం 1985 సంవత్సరము 100; 4 1/2శాతం 1986 సంవత్సరము 100; గవర్నమెంట్ ఆఫ్ మైసూరు బుడ్డాలు 4 1/4 శాతము 1970 సంవత్సరము 95 50 4 1/4 శాతము 1972 సంవత్సరము 95-00 4 1/2శాతం 1974 సంవత్సరం 99 75.

బ్యాంకులు — ఇండియన్ బ్యాంకు 156-10, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 147-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 18-87.

సుగర్స్:— ఆంధ్ర 17-36. కాసే 105-00, ఇ.ఐ.డి. 87-50. కె.సి.పి 28-90 మైసూర్ 46-75

రబ్బరు:— కైలాస్, 6-15, మలంకర 16-00, రాజగిరి 18-60. సైకుంరమ్ 30-50

టీ:— హైలెబు 8యా 12-00 హైలాండ్ 15-10 దేవషోలా 24-39 బాన్‌సుఖ్ 23-87 బ్యార్క్‌సైడ్ 20-75. సిర్‌మూరె 20-90, యుసైడ్ సిలగిరి 22-90.

టీకాఫీ:— సెంట్రాపీక్ 4-60. కోటగిరి 5-40 వాటర్‌ఫాల్ 2-42

కాఫీ:- కాఫీల్యాండ్స్ 14 73 రాజేంద్ర 11 26.

కెమికల్స్:- బెంగుళూరు పులిస్ 226 80; లకిం గ్ హోమ్స్ 264.80; కోయంబత్తూరు కాటన్ 167; కోయంబత్తూరు వయోనీర్ 258 50; ధనలక్ష్మి 206 50; మెట్టూరు 278; ప్రీమియర్ 281; రాధాక్రిష్ణ 27-00 రాజలక్ష్మి 92 00; వసంత 276 00 వెంకటేశ 150 00

సిమెంట్:- ఒరిస్సా 14 00.

కెమికల్స్:-ఫ్యాక్స్ 6 00 తిరుపాన్నూర్ 16 90.

ట్రాన్స్పోర్ట్:-స్టాండర్డ్ మోటార్స్ 11 40 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 213

ఇతరములు:-బిస్కి 291 40; కార్పొరండమ్ 183 50; మద్రాసు రబ్బరు 14 85; ప్యారీస్ కన్ఫెక్షనరీ 8 40; క్యాడిస్ 129 0; టెక్స్‌టూల్స్ 155. యుసైడ్ బ్రూయరీస్ 34 58. వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 194 50;

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజ్ ముగింపు ధరలు;—కాకా అర్డినరీ 144-75. ఇండియన్ ఐరన్ 24.12 లోంబేడైయింగ్ 72-70; పెట్రల్ ఇండియా 125. సెంచరీ 596 ఇండియా యునైటెడ్ అర్డినరీ 22.30! ఇండియా యునైటెడ్ ప్రిఫరెన్స్ 2-79; కోహినూర్ 321; స్టాండర్డ్ 870. ఇండియా 255. ఎ.సి.సి. 154 బేలాపూర్ ఎస్ 207: బి.బర్మా (పాతది) 65-20; బి.బి. పెట్రోల్ 3-08 ఇండియా రాగి 3-82, నేషనల్ రేయాన్స్ 377-50, హిందుస్థాన్ మోటార్స్ 17-92 ప్రిమియర్ ఆటోమొబైల్స్ 101,50. ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 157. సిందియా 12 36 కాకా కెమికల్స్ 18-00. కాకా లోకోమోటివ్స్ 288-వోల్టాస్ 270-ముకుంద్ ఐరన్ 19-60, భుటాన్ 220. కాకా మిల్స్ 58-70, ఒరిస్సా సిమెంట్స్ 15-36. శివరాజ్‌పూర్ 28-00, కాకా ఆయిల్స్ 66-50, కాలీ దండ సుగర్ 157. సిమెంట్ 258-

సెక్యూరిటీల ముగింపు ప్రారంభ లో ఉన్నట్లుగానే ఉన్నది,

కాకా అర్డినరీ, సెంచరీమిల్స్ ఆధిక్యంతో నేడు స్టాక్ ఎక్స్ఛేంజ్ స్థిరంగా ఉంది.

ఉక్కు:— కాకా అర్డినరీ 148 50 నుండి 145 00 వరకు పెరిగి 144 75 వద్ద నిలిచింది ఇండియన్ ఐరన్ 24 04 నుండి 23.96కు దిగజారి 24 12తో ముగిసింది.

కెమికల్స్:- సెంచరీ 591తో ప్రారంభమై 589కు దిగజారి ముగింపు వేళకు 596కు పెరిగింది. కోహినూర్ 321 వద్ద స్వదేశీ 255 వద్ద కాకా డైయింగ్ 62 70 వద్ద ముగిసాయి స్టాండర్డు 885నుండి 862కు దిగజారి 872వద్ద నిలిచింది.

ఇతరములు:- వోల్టాస్ 270కు 5 50, నేషనల్ రేయన్స్ 377-50కు 3-50 పెరిగాయి. అపోసిడేటెడ్ సిమెంట్ 154 వద్ద నిలిచింది. ప్రిమియర్ కన్‌స్ట్రక్ 157 వద్ద, బొంబాయి-బర్మా 65-20 వద్ద నిలచాయి. ఆల్ కాకా యాక్‌డాన్ 318 కి 6 పాయింట్లు, ఇండియన్ డైస్టఫ్ 380కి 7-50 పెరిగాయి. కాకా ఇంజనీరింగు 289-50 నుండి 285-50కి దిగి ముగింపు వేళకు 1-50 లాభంతో 288 వద్ద నిలిచింది. కాకా కెమికల్స్ 18-00 వద్ద నిలిచింది. కాని సిందియా స్టీమ్ 12.36 కు తగ్గింది ప్రిమియర్ ఆటోమొబైల్స్ 105-50 వద్ద. హిందుస్థాన్ మోటార్స్ 17-92 వద్ద స్థిరపడ్డాయి. సెక్యూరిటీలు స్థిరంగా ఉన్నాయి.

సూనెగి జలు

బొంబాయి, అక్టోబర్ 7 (పి.టి.ఐ)

మాసెగింజల మార్కెటు మిశ్రితంగా ఉంది. వేరుపెనగ వేరుపెనగ తెలకపిండి పత్తిగింజలు స్థిరంగాఉన్నాయి. ఆముదాలు, అవిసెలు తగు ముఖంగా ముగిసాయి. ఆముదాల ధరలు ప్రారంభంలో కొంగుగా పెరిగాయి. కాని మద్దతు లేకపోవడంతో తగ్గుముఖంగా ముగిసాయి. వేరుపెనగ ధరలు పైకి కిందికి ఊగిసలాడి స్వల్ప మార్పుతో ముగిసాయి. పత్తితోపాటు పత్తిగింజల ధరలు మెరుగుగా ఉన్నాయి. ఆముదాల వ్యాపార్యారం స్వల్పంగానే ఉంది.

మార్చి—ఆముదాలు 165-75 తో ప్రారంభమై 166 కు పెరిగి 164-75 కి దిగజారింది.

జనవరి:— వేరుపెనగ 216-75 తో ప్రారంభమై 217-25 కు పెరిగి 216-12 కి దిగింది వేరుపెనగ తెలకపిండి 380-75 వద్ద నిలబడింది.

మార్చి:-అవిసెలు 36-37 వద్ద స్థిరంగా ఉన్నాయి.

జనవరి — పత్తిగింజలు 380—75 వద్ద స్థిరంగా ఉన్నాయి.

ఇండియన్ ఐరన్‌కు స్వల్ప గిరాకి

కలకత్తా అక్టోబరు 7 (పి.టి.ఐ)

నేడు మందగా వడిచిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఇండియన్ ఐరన్స్ కొంతవరకూ చురుకుగా వున్నాయి. దీనితో ఈమధ్య కలిగిన నష్టాలు కొంతవరకు పూడుకున్నాయి.

స్పెక్యులేటివ్ మద్దతు లభించడంతో ఇండియన్ ఐరన్స్ 24 02తో ప్రారంభమై 24,14 వద్ద నిలచాయి టెక్స్ మూకోస్ 23 30 వద్ద, గెస్కీన్ 37 37 వద్ద. ఇండియన్ రాగి 5.96 వద్ద నిలిచాయి.

బుర్రాకర్స్ కొన్న 17.12 వద్ద హెచ్చారు. జనుము 19 19 వద్ద స్థిరంగా ఉన్నాయి. కాగితంలోకి రియల్ 36 55 వద్ద, శ్రీ గోపాల్స్ 26 62 వద్ద ఉన్నాయి.

ఇతరముల ముగింపుధరలు

రిలయన్స్ రబ్బరు 37-37, హిందుస్థాన్ మోటార్స్ 17-97, ఇండియన్ అల్యూమినియమ్ 37.87, ఇండియన్ కేబుల్స్ 36-87 కోహినూర్ 13-44, కేశోరామ్ 28-16, టెల్కో 213-44, టైటాన్ ఇండస్ట్రీస్ 12-31, ఒరిస్సా సిమెంట్ 15-25, సెక్యూరిటీస్:— 1966 సంవత్సరం కన్వర్టబుల్ బుణాలు 66 08 వద్ద నిలబడ్డ సెక్యూరిటీలు స్థిరంగాఉన్నాయి.

సుగర్స్:- చంపారన్ 14-00 ఎస్.కె.జి 7-81.

టీ:- బూర్ బ్రాండ్ 12-37, దుప్లాగర్ 28-20, గ్రాబ్ 8-06 జోర్‌పూర్ 14-37, సుంగ్మా 14-44, హంతపరా 14-25, హుల్లీబారి 13-50 కిలీ కాట్ 15-94

ప్రిఫరెన్సు షేరు:— దాల్మియా 8-12, కలకత్తా ఎలక్ట్రిక్ 14-87, ఎస్.ఎ.టి. రబ్బరు 72-50.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త
ఫోన్: 41255

100కిలోగ్రాముల తూకం

సోమవారం 7-10-68

వన్నియ్యంకొ	64-00	76-00
దొడ్డు బియ్యం	52-00	54-00
గొట్టె బియ్యం	49-00	50-00
అక్కుళ్ళు	56-00	61-00
19 నెం బి	52-00	60-00
ఢిల్లీ భోగాలు	64-00	66-00
తెల్ల జొన్నలు	40-00	44-00
చట్టి జొన్నలు	29-00	36-00
పచ్చ	80-00	82-00
పసుపు	180-00	151-00
పెద్ద కందులు	68-00	75-00
ఎర్ర కందులు	62-00	70-00
పెసలు కొ	45-00	50-00
మినుములు	57-50	62-00
నువగలు	50-00	52-00
ఉలవలు	26-00	27-50
నెల్లెం	85-00	91-00
మిర్చి	180-00	250-00
చింతపండు	35-00	70-00
ఉల్లిగడ్డ	20-00	23-50
గోధుమలు బ	59-00	65-00
మక్క గోధుమలు	55-00	57-00
కుసుమలు	48-00	49-00
నువ్వులు	85-00	90-00
యిలాతి పలుకు	60-00	85-00
పెద్ద యిలాతి	113-00	116-00
ఆముదాలు	57-00	59-00
పత్తిగింజలు	33-00	35-00
నూనె	19-00	
పెద్ద కందిపప్పు	92-00	94-00
చిన్న కందిపప్పు	85-00	88-00
మినప పప్పు	79-00	82-00
పెసర పప్పు	63-00	69-00
శెనగ పప్పు	56-00	61-00
పిరిపెనగ పప్పు	74-00	75-00
లంకపప్పు	52-00	54-00
ధనియాలు	55-00	65-00
ఇలాతి కాయ	51-00	73-25

బొంబాయి మార్కెట్

సోమవారం 7-10-68

బులియన్ వెండి	286-00
రాగిగుక్కు	580-00
ఏసం	207-00
తగరం	340-00
పుదీన	95-00
పాదరసం	2150
కర్పూరం	18-25
లవంగాలు	270-00

నూనె గింజలు రెడి

వేరుపెనగ పెద్దది	44-25
నిజాం	44-75
కోరమాండల్ రెడి	45-25

నూనెగింజలు (వాయిదా

అవిసె పెద్దవి	86-62
చిన్నవి	85-00
ఆముదాలు (మద్రాసు)	81-50
" పెద్దవి	80-62
వేరుపెనగ నూనె రెడి	18-60
అవిసినూనె	15-50
ఆముదం (మొదటిరకం)	15-50
" (రెండవరకం)	14-25
మిర్యాలు	160-00
కొబ్బరినూనె	29-12

50 వేల రూపాయిలతో నిర్మించనున్న తాలూకా కాంగ్రెసు భవన ఎమ్. ఎల్. సి. శీలం సిద్దారెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు. భవనానికి స్థలం దానమిచ్చిన శ్రీ చెర్కుపల్లి హనుమయ్య చౌదరి (కళ్ళజోడు కలవ్యక్తి)కూడా చిత్రంలో ఉన్నారు.

పతాక ఆవిష్కరణ చేస్తున్న చెర్కుపల్లి హనుమయ్య చౌదరి

విత్తనాలఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వప్రోత్సాహం

సామర్థ్యంతో పనిచేసే క్షేత్ర సిబ్బందికి బహుమతులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 7

విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలలో పనిచేసే క్షేత్ర సిబ్బందికి ప్రోత్సాహమిచ్చేందుకు బహుమతిలిచ్చే పథకం ఒకటి చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఒక లేఖలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలనూ కేంద్రపాలిత ప్రాంతాలనూ కోరింది.

ప్రతి రాష్ట్రంలో అత్యున్నత మంగా నిర్వహించబడిన క్షేత్రాల సిబ్బందికి వరుసగా బహుమతులూ, మేలురకం విత్తనాల ఉత్పత్తి కార్యక్రమం నిర్వహిస్తున్న ఆఫీసరుకు రాష్ట్ర స్థాయి యోగ్యతాపత్రం బహూకరించేవిధంగా ఒక పథకాన్ని కూడా, కేంద్రం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనా వర్గాలకూ సూచించింది.

ఈ బహుమానాలు ఇవ్వడానికి అయ్యే ఖర్చులో సగం భరించడానికి సంసిద్ధం కావడమే కాకుండా అత్యుత్తమ నిర్వహణకుగాను రాష్ట్రానికి అఖిల భారతరోలింగ్ ట్రోఫీ ఇచ్చే పద్ధతి చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వం ఎంపిధత ప్రకటించింది.

ఆయా రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా ఈ పథకంలో మార్పులు చేర్పులు చేసుకొనవచ్చును. మేలురకం విత్తనాల ఉత్పత్తి కార్యక్రమంక్రింద సిఫార్సు చేసిన రకాలచిటలకు ఉపయుక్తంఅయ్యే పరిశుభ్రమైన మంచి నాణ్యత గల విత్తనాలఉత్పత్తి విషయంలో క్షేత్రసిబ్బందికి శ్రద్ధాసక్తులు పెంపొందింపచెయ్యడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం, ఈ పథకం శీఘ్రంగాచేపట్టాలని గత ఆగస్టుమాసంలో న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్ర వ్యవసాయ, సహకారాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల మంత్రుల సంయుక్తసమావేశం సిఫార్సు చేసింది.

సుబ్రతోకప్ సోకర్ పోటీలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 7

ఇక్కడ నవంబరు 1 నుంచి ప్రారంభమయ్యే సుబ్రతో ముఖర్జీకప్ టోర్నమెంటులో పాల్గొనటానికి 20 జట్లను ఎన్నికచేశారు.

మొట్టమొదట పి.మూన బళాధిపతి కీ.శే. పర్ మార్టల్ ఎం. ముఖర్జీ జ్ఞాపకార్థం మూడేళ్ళ క్రిందట ఈ టోర్నమెంటును అరంభించారు. దీనిలో 13 రాష్ట్రాలు, యూనియన్ ప్రాంతాలు పాల్గొంటాయి

కొదిరోజులలోనే ప్రారంభమైన టోర్నమెంటులో పాల్గొనటానికి గాను ఎన్నుకున్న జట్టులో గవర్నమెంటు మల్టిపర్పస్ హైస్కూల్ ఎస్.సి (హైదరాబాదు) జట్టు ఒకటి.

'మహాత్మా' పత్రిక 11వ వార్షికోత్సవం

విజయవాడ, అక్టోబర్ 7

గాంధీజయంతి-మహాత్మా వారపత్రిక 11 వ జన్మదినోత్సవ సభలకు అక్టోబర్ 2 వ తేదీన గాంధీనగర్ లో యస్. కె పి వి. ఉన్నత పాఠశాలలో కావన సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవము చేశారు. మహాత్మా-పత్రిక వివిధ రంగములలో ఇచ్చిన్నట్టుగా ప్రజల సమస్యలను ప్రభుత్వ కమిటీల యెదుట నివేదించి ఎట్లు కార్యసాధ్యం గాంచినదీ శ్రీ మార్తాప్రకాశరావు చేశ వ్యాఖ్యానంగా వ్యక్తి ఆర్థికాభివృద్ధికై పటుకృషి సల్పుతున్నదీ శ్రీ వెంకటరత్నం వివరించారు. ఆర్థిక స్వాతంత్ర్యం లభించనిదే రాజకీయ స్వాతంత్ర్యం ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.

ఆ తర్వాత, 82 సంవత్సరముల వృద్ధుడు డాక్టర్ ఉప్పులూరి పట్టాభి రామయ్య యోగాసనములను ప్రదర్శించి వాటి ప్రయోజనం గురించి మాట్లాడారు. తర్వాత కవి కాగోపిలో రానురాజ భూషణుని కవితా శిల్పచిత్రమును గూర్చి శ్రీ పి.కె. వరదరాజు ఉపన్యసించారు. పుర ప్రముఖులు, ఉద్యోగస్థులు ఉపాధ్యాయులు విద్యార్థులు, స్త్రీలు పలువురు సభకు హాజరైనారు.

సాయంకాలము డాక్టర్ ప్రకాశ్ చంద్ర శతవధి అధ్యక్షతను బహిరంగ సభ జరిగినది. పుర ప్రముఖులు పలువురు హాజరయ్యారు. అధ్యక్షుడు పత్రికను, ఎడిటర్ ను వివిధ రంగములలో ఇన్నేండ్లుగా చేసిన సేవను అభినందించి, మానవ సేవకే సమాజ ఆర్థిక పురోగతికి చేస్తున్న సేవలను ప్రశంసించారు.

ఆంధ్ర పితామహా మాడపాటి హనుమంతరావు (శ్రీ టి. యస్. రాజు కోయంబత్తూరు (శ్రీ రాజు చెట్టియార్ కెన్నెస్ (శ్రీ టి. కనకరాజు, సిస్టర్ యాక్టర్ (శ్రీ మిక్కిలినేని కేంద్ర జల విద్యుత్ శాఖా మాత్యులు డాక్టర్ కె యల్. రావు, (శ్రీ పి.వి. నరసింహారావు, (శ్రీ రాజా అప్పారావు. (శ్రీ వి. కె. రాఘవాచారి, (శ్రీ వి.వి. నరసింహారావు, (శ్రీ రాజా అప్పారావు. (శ్రీ వి. కె. రాఘవాచారి, (శ్రీ మాగంటి అనంతయ్య, సభ్యులకు శుభాశంసలను ఎడిటర్ (శ్రీ కొల్లిపాడి సూర్యప్రకాశరావు చదివారు.

ఉపాధ్యాయ విద్యాభివృద్ధికి అఖిల భారత పథకం

న్యూఢిల్లీ అక్టోబరు 7

ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల విద్యాభివృద్ధికి సంబంధించిన జాతీయ గోష్ఠి ఒకటి వచ్చే డిసెంబర్ పారంభమైనది. 6 రోజులపాటు జరిగే ఈ గోష్ఠిలో చర్చించే ప్రధాన అంశాలలో, ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల విద్యాభివృద్ధికి సంబంధించిన అఖిల భారత పథకం ఒకటి తయారుచేసే విషయం ప్రధానమైంది, 1961 నుంచి 1976కు, అంటే ఈ కాలానికిగాను ఈ పథకం తయారు చేస్తారు.

చతుర్థ ప్రణాళిక కాలంలో ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల విద్యాభివృద్ధికిగాను ఈ గోష్ఠిలో ఒక పథకాన్ని స్థూలంగా తయారు చేస్తారు అంటేగాక తృతీయ ప్రణాళిక అఖరు రెండేళ్లలోను ఈ విషయంలో తీసుకోవలసిన చర్యలను గూడా దీనిలో సూచిస్తారు.

తృతీయ చతుర్థ, పంచమ పంచవర్ష ప్రణాళికల కాలంలో వేర్వేరు రాష్ట్రాలకు దక్కేటట్టు కావలసిన ప్రయిమరీ స్కూలు ఉపాధ్యాయులు, మిడిల్ స్కూలు ఉపాధ్యాయుల వివరాలను గురించి అంచనాలను గూడా గోష్ఠిలో తయారు చేస్తారు

తృతీయ ప్రణాళిక అంతానికి ఉపాధ్యాయుల విద్యాపరిస్థితిని గురించి గూడా, ఏ రాష్ట్రానికారాష్ట్రం ప్రత్యేకంగా, వరిశీలిస్తారు. ఈ సందర్భంలో వీరు ద్వితీయ ప్రణాళిక అంతానికి వున్న పరిస్థితిని, తృతీయ ప్రణాళికలో జరిగే అభివృద్ధిని గణనకు తీసుకొంటారు.

ప్రతి రాష్ట్రంలోను ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల విద్యాభివృద్ధిలో సాధించవలసిన లక్ష్యాల నిర్ణయం, తృతీయ, చతుర్థ, పంచమ పంచవర్ష ప్రణాళిక కాలంలో అటువంటి ఉపాధ్యాయుల విద్యాభివృద్ధికిగాను పథకాలను తయారు చేయటం మొదలైన వాటిని గూడా దీనిలో చేరుస్తారు, ఇతర విషయాలను గూడా చరిస్తారు.

ఈ గోష్ఠి అఖరురోజున అంటే ఈ నెల 11న కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ శ్రీమతి డి.ఎస్. కొందరం రామచంద్రన్ ప్రసంగిస్తారు.

భారత చెక్ వాణిజ్య చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (పి.టి.ఐ)

భారత్, చెకోస్లవేకియాల మధ్య మరి ఐదేళ్ళపర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనే విషయంపై నే ఇక్కడ ప్రాథమిక చర్చలు ప్రారంభమయాయి,

చెకోస్లవేకియా ప్రతినిధివర్గం నేడు భారత అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మన భాయ్ షాతో సమావేశమైనది. పరస్పరం వస్తువులను ఎగుమతి దిగుమతి చేసుకొనే విషయంపై రెండు దేశాల అధికారులు తమ తమ అభిప్రాయాలు ప్రకటించుకొన్నారు మరికొన్ని రోజుల పాటు ఈ చర్చలు సాగుతాయి.

ప్రస్తుత వాణిజ్య ఒప్పందం ఈ సంవత్సరాంతంతో పూర్తి అవుతుంది

వరమాన సంవత్సరంలో ఇరువైపులా రు 12 కోట్ల వ్యాపారం జరుగుతుందని భావిస్తున్నారు ప్రస్తుత దర్పల ఫలితంగా 1966 అఖరుకు ఈ వాణిజ్యం రెట్టింపు కావచ్చు.

యెడపల్లి పంచాయతీ సమితి భవనానికి శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు, అక్టోబర్ 7

రాష్ట్రప్రణాళిక పంచాయతి శాఖ మంత్రి డాక్టర్ యం చెన్నారెడ్డి ఈనెల 4వ తేదీ బోధన్ తాలూకా యెడపల్లిలో పంచాయతీసమితి కార్యాలయ భవనానికి శంకుస్థాపన జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ చౌటుపల్ల హనుమంతరెడ్డి అధ్యక్షత వహించారు యెడపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రేణు కా దాసరావు మంత్రికి స్వాగతం చెప్పి, సమితి సాధించిన అభివృద్ధిని వివరించారు

నిజామాబాద్ జిల్లాలోని 12 బ్లాకులలో ఆర్మూరులో మాత్రమే స్వంత భవనమున్నదనీ రెండవది యెడపల్లిలో నిర్మిస్తున్నారనీ. దీనికి సుమారు 58 వేలు ఖర్చు అగుననీ అందులో ప్రభుత్వం 25 వేల రూపాయలు యిచ్చిందనీ మంత్రి డా॥ చెన్నారెడ్డి చెప్పారు. నిజామాబాదు జిల్లాలో సేద్యమునకు కావలసిన మంచినీరు; నిజాంసాగర్ నుండి నీటి సరఫరా మొదలైన సదుపాయాలు, కావలసినంత ఎరువులు లభ్యమగుచున్నవనీ, అందువల్ల యీజిల్లాలో వరి, చెరుకు పంటల ఉత్పత్తిని రెండింతలు చేయవలెనని మంత్రి రైతులను కోరారు.

ఖండపారా చక్కెర ఫ్యాక్టరీలో ఉత్పత్తి చాలా తక్కువగా ఉన్నదనీ ఈ స్థితి ఎవ్వరికీ ప్రయోజనకరం కాదనీ అందువల్ల చెరుకు ఉత్పత్తిదారులు దీనిని ప్రోత్సహించరాదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు

జానకంపేట సమీపాన స్థాపిస్తున్న సహకార చక్కెర ఫ్యాక్టరీ పాటాలను త్వరగా సంఖ్యం కొని, దాని అభివృద్ధికి తోడ్పడాలని కూడా డాక్టర్ చెన్నారెడ్డి విజ్ఞప్తి చేసారు.

జాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది

రాష్ట్రమున్సిపాలిటీల సమగ్రబిల్లు

వచ్చే అసెంబ్లీ సమావేశంలో పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 7

వచ్చే అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర మున్సిపాలిటీల సమగ్రబిల్లును పథకు సమర్పించడానికి నేడు జరిగిన సమావేశంలో రాష్ట్రమంత్రివర్గం నిశ్చయించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 8 మున్సిపల్ దట్టాలు ఇప్పుడు అమలులో ఉన్నాయి.

వరంగల్ ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

వరంగల్, అక్టోబర్ 7

ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం దశమ వార్షిక మహాసభ గత నెల 30 వ తేదీ జరిగింది.

1962-68 సంవత్సరం నివేదిక 1963-64 వ సంవత్సరం బడ్జెటు ప్రతిపాదనలను సంఘపు మేనేజరు శ్రీ మరువ్వల మల్లయ్య సమర్పించారు.

తర్వాత 1968-64 వ సంవత్సరమునకు ఈక్రింద పేర్కొన్నవారితో మా తన కార్యవర్గమును పశ్చిమముగా ఎన్నుకున్నారు

శ్రీ మండల మల్లయ్య (అధ్యక్షుడు)
శ్రీ కోరె కొమురయ్య (ఉపాధ్యక్షుడు)
శ్రీ అన్న లింగయ్య (కార్యదర్శి)
శ్రీ గౌడ కొమురయ్య (కోశాధికారి)
సభ్యులు శ్రీ గౌడవీరయ్య శ్రీ కుందల రామస్వామి శ్రీ జిమక కొమురయ్య శ్రీ చిరా కొమురెల్లి శ్రీ అన్న ఆయిలయ్య శ్రీ బంధారి భిక్షపతి శ్రీ దయ్యాల ముత్తయ్య.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. (14)-1968-'64

పోస్ట్ ప్రీ యూనివర్సిటీ కోర్సులను కొనసాగించడానికి 800 స్కాలర్ షిప్పులు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను కొనసాగించడానికి 100 స్కాలర్ షిప్పులను ఇవ్వడం కోసం త్వరలో జరుగనున్న ఒక పోటీ పరీక్షలో పాల్గొనడానికి 5-11 1962 తేదీన మధ్యాహ్నం 5 గంటల వరకు దరఖాస్తులు తీసుకోబడును ఈ స్కాలర్ షిప్పులలో ప్రతిభానిలోని 50 స్కాలర్ షిప్పులను రాష్ట్రంలోపలవల విద్యాసంస్థలలో చదువుతున్న వారికి, మిగిలినవి రాష్ట్రంలో వున్న విద్యా సంస్థలలో చదువుతున్న వారికి ఇవ్వబడును.

గమనిక : జాతీయ స్కాలర్ షిప్పుల పథకం క్రిందను, భారత ప్రభుత్వం ఉద్యోగంలో వున్న ఉపాధ్యాయుల పిల్లలకు పర్యాటు చేసిన మెరిట్ స్కాలర్ షిప్పుల క్రిందను, పొందినవారు ఈ స్కాలర్ షిప్పులకోసం దరఖాస్తులను పంపడానికి అర్హులు కారు.

యోగ్యతలు : 1968 మార్చి-ఏప్రిల్ నెలలో జరిగిన ప్రీ యూనివర్సిటీ కోర్సు పరీక్షలోను లేక దానితో సమాన్యమైన పరీక్షలోను, (అనగా హెచ్. ఎస్. సి. మట్రిక్యులేషన్). ఇంటర్మీడియేట్. ప్రీ-మెడికల్. ప్రీ-ఇంజనీరింగ్. ప్రీ-అగ్రికల్చర్. ప్రీ-వెటర్నరీ లేక మరే ప్రీ- ప్రొఫెషనల్ కోర్సులలోనైనా గాని లేక మొదటి డిగ్రీ పరీక్షలోగాని మొదటి క్లాసులో లేక డివిజన్ లోగాని, లేక ఈ రెండూ లేనివాటిలో మొత్తం మార్కులన్నీ కలుపుకుంటే ప్రతి పుస్తకంలో మాటికి 60 మార్కులు వచ్చిన పక్షంలోగాని ఈ స్కాలర్ షిప్పులకు దరఖాస్తు పంపవచ్చును. అభ్యర్థి తండ్రి లేక గార్డియను వెలబేతనం రు 800/-కు మించి వుండరాదు

వయసు ; 1963 జూలై 1వ తేదీకి

(1) ప్రీ యూనివర్సిటీ కోర్సు స్టాండర్డ్ పరీక్షకు 16 వండ్లకు పైన 18 వండ్లకు లోపు వుండాలి.

(2) డిగ్రీ స్టాండర్డ్ పరీక్షకు 20 వండ్లకుపైన 25 వండ్లకు లోపున వుండాలి

స్కాలర్ షిప్పుల రేటు:

| | రాష్

6 రూట్లలో బస్సుల ద్వారా టపా చేరవేసే ఏర్పాట్లు

ప్రాంతీయ తంతి, తపాలా సలహా సంఘంలో పోస్టుమాస్టర్ జనరల్ వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 7

ఆంధ్ర తంతి తపాల మండలం పేరును ఆంధ్రప్రదేశ్ తంతి తపాల మండలం అని మార్పుచేయాలన్న ప్రతిపాదనను తంతి తపాలా వ్యవహారాల సలహా సంఘం అష్టమ సమావేశం ఆమోదించి సిఫార్సు చేసింది.

ఈ సంఘ సమావేశం యీ ఉదయం 11 గంటలకు పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో జరిగింది. పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ. యం. విపొరంగపాణి అధ్యక్షత వహించారు. ఇకనుంచీ యీ సంఘం సమావేశాలు ఆరు నెలలకొకసారి జరగాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ పొరంగపాణి యీ సంఘం కోరిందంటే సమావేశం తర్వాత యీ మండలంలో జరిగిన తంతి తపాల సౌకర్యాల విస్తరణను వివరించారు. నవీన జిల్లాలలో 883 కొత్త బ్రాంచి ఆఫీసులు ఏర్పాటయ్యాయనీ, వచ్చే ఆరు నెలలలో మరో 465 బ్రాంచి కార్యాలయాలు నెలకొల్పాలన్న ప్రతిపాదన వున్నదనీ వివరించారు. రోజు వారీ తపాలా వస్తువుల బట్వాడా 288 గ్రామాలకు కల్పించారన్నారు. 990 బ్రాంచి ఆఫీసులలో సేవింగ్సు బ్యాంకు సౌకర్యాలు కల్పించారని చెప్పారు.

ఈ కింది ఆరు మార్గాలలో మోటారు బస్సులలో తపాలు చేరవేసే ఏర్పాటు చేశారు. 1 హైదరాబాదు-విజయవాడ 2 తిరుపతి-రేణిగుంట, 3. ద్రోణాచలం నంతపురం, 4 నిడదవోలు-నర్సాపురం 5. పార్వతీపురం-పిరిపట్టం, 6 నెల్లూరు-హనుమకొండ.

వరంగల్ లో ఇటీవల టెలిప్రింటర్ సర్వీసుకు ప్రారంభోత్సవం జరిగింది శాఖ ద్వారా నిర్వహించబడే ఒక టెలిగ్రాఫ్ ఆఫీసు కూడా ఏర్పాటు చెయ్యడం జరిగింది.

ఈ సమీక్షా శాఖలో వివిధ జిల్లాలలో 16 పోస్టల్ స్ట్రక్చరల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీ కార్యాలయాలు ఏర్పాటై పోయాయి ప్రజలకు బాబాటికి రుగుతున్న అవసరాలు తీర్చేందుకుగాను ప్రస్తుతం ఉన్న టెలిఫోన్ సర్వీసును 20 ఎక్స్ఛేంజీలలో విస్తరింప చెయ్యడం, బొబ్బిలి విజయవాడ, అనకాపల్లి పట్టణాలలో ట్రంక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు స్థాపించి ఏర్పాటు చెయ్యడం ఉన్నవాటిని విస్తరింప చెయ్యడం జరిగింది

విశాఖపట్నం, విజయవాడలలో ఆటోఎక్స్ ఛేంజీల నిర్మాణం పనిచురుగ్గా సాగుతోంది. నెల్లూరు నిజామాబాదు, తెనాలి, శాకినాడలలో సహా మరో ఏడు పట్టణాలలో ప్రధాన ఆటోఎక్స్ ఛేంజీలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. నిజామాబాదు, తెనాలివంటి చోట్ల ఇందు నిమిత్తం రెవెన్యూ అధికారులు అనువైన స్థలాలు సేకరించి వచ్చారు. ఇటువంటి చోట్ల ఈ ఎక్స్ఛేంజీల ఏర్పాటుకు మరికొంత అవసరం జరగవచ్చును. నెల్లూరు, మదనపల్లి, కర్నూలు, సికింద్రాబాదు వగైరాల మధ్య కూడా టెలీ ప్రింటర్ సర్వీసు ప్రారంభిస్తారు. సికింద్రాబాదు విజయవాడల మధ్య వి ఎఫ్. టి వర్గతివ ఒక సర్వీసు త్వరలోనే ప్రారంభిస్తారు.

వీధులకు పేర్లు

హైదరాబాదులో జనరల్ పోస్టాఫీసు కొరకు కొత్త భవనం నిర్మించాలన్న ప్రతిపాదనకు ఆమోదం లభించింది మాసాబ్ ట్యాంకు నిర్మాణం మరుగు రెండు సంవత్సరాలలో పూర్తి కాగలదని ఆశిస్తున్నారు హైదరాబాదు సికింద్రాబాదు జంటనగరాలలో వీధులకు పేర్లు లేక పోవడం చేత తంతి, తపాలా శాఖ బట్వాడా సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గురించి పోస్టు మాస్టర్ జనరల్ వివరించారు. సలహా సంఘం ఈ విషయం పరిశీలిస్తున్నది

తపాలా బట్వాడాలో ఆలస్యం జరగకుండా చిరువామాలలో నగరంలోని జూపు సంఖ్యలను స్పష్టంగా వుదహరించి చిరునామా వివరంగా స్పష్టంగా వ్రాయాలని ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం తదితర ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు తెలియ చేయడం జరిగిందన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల పేర్లూ, నగర లోని పోస్టుఆఫీసులను వివరిచే పటంగల ఒకకరపత్రాన్ని ప్రచురించారు. ఈ విషయం పై ఒక పోస్టు ఉద్యోగి రచించిన "స్వయం కృతం" అనే పాటకాన్ని ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ప్రసారం చేయనున్నది,

టెలిఫోనులు, తంతి తపాలా సర్వీసుల వినియోగంలో ప్రజలకు కలుగుతున్న యిబ్బందుల గురించి వచ్చిన నిర్దిష్టమైన ఫిర్యాదులపై చర్చ జరిగింది ఈ విషయంలో తంతి తపాలాశాఖ తీసుకున్న చర్యలను సలహా సంఘం ప్రశంసించింది.

తంతి తపాలా శాఖ కార్యాలయాలన్నింటిలోనూ సిబ్బంది చాలినంత మందివున్నారనీ, లోపాలువుంటే అవి సిబ్బందికి యిచ్చిన శిక్షణ లోపాలుగానీ సిబ్బంది యొక్క నిర్లక్ష్యంగానీ అయి వుండాలని సిబ్బంది లోపాలను ప్రజలు శాఖ దృష్టికి వెంటనే తీసుకురావాలని శ్రీ పొరంగపాణి విజ్ఞప్తి చేశారు. ఈ కింది అవధికార సభ్యులు యీ సమావేశానికి హాజరైనారు: శ్రీ కె. రమాపతిరావు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి అంకిరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ పార్లమెంటు వెంకటేశ్వరరావు రాజ్యసభ సభ్యులు ఎర్రం సత్యనారాయణ, యం ఎల్ సి శ్రీ టి టి కృష్ణమూర్తి ఆదోని ఆయిల్ సీడ్సు అండ్ ఆయిల్ ఎక్స్ఛేంజి లిమిటెడ్ కంపెనీ అధ్యక్షులు శ్రీ జి దశరథరామిరెడ్డి. మద్రాసు మైకా ఆపోసిషేషన్ కార్యదర్శి, గూడూరు శ్రీ డి రామమోహన్ రావు, విశాఖపట్టణం. శ్రీ వాసుదేవనాయక్ శాసన సభ్యులు రాష్ట్రప్రభుత్వంతరపున పి. డబ్ల్యు డి అధికారి హాజరైనారు.

బాబా ఖరక్ సింగ్ భౌతిక కాయానికి అంత్యక్రియలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (పి.టి ఐ)

నిన్న ఇక్కడ మరణించిన ప్రముఖ శిక్కు నాయకుడు బాబా ఖరక్ సింగ్ భౌతిక కాయానికి నేడు అంత్యక్రియలు జరిగాయి.

శిక్కు నాయకుని అంతిమ యాత్ర ప్రారంభం కావడానికి ముందు ప్రధాని నెహ్రూ ఆయన కళేబరంపై పూలగుత్తిని ఉంచారు. పాత ఢిల్లీలోని రకాబ్ గంజ్ వీధిని దిగమబోధ్ ఘట్టానికి ఊరేగింపు బయలుదేరింది. లోపలా వందలాది ప్రజలు బారులుతీరి నిలబడి శిక్కు నాయకుని అంతిమదర్శనం చేసుకొన్నారు.

బాబా ఖరక్ సింగ్ కళేబరంపై పూలగుత్తులు ఉంచిన ప్రముఖులలో లోక్ సభ స్పీకర్ శ్రీ హనుమంతయ్య, కేంద్ర రైల్వేలు, వ్యవసాయ శాఖల మంత్రులు శ్రీయుతులు హెచ్. సి. దాస్ వ్వరామ్ సుభాగ్ సింగ్, కేంద్ర రైల్వేల శాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ ఖాన్ ఢిల్లీ మేయర్, సిఫి కమిషనర్ శ్రీ ధర్మవీర, చండీగఢ్ శాసన్ని ఉంచినవారిలో శ్రీ ధర్మవీర మరో పుష్పగుచ్ఛాన్ని ఉంచారు ఢిల్లీలోని వివిధ సంస్థల తరపున పూలగుత్తులు ఉంచబడ్డాయి. బాబా కుని గౌరవార్థం వివిధ శిక్షుసంస్థలకు చెందిన మమారు వందమంది విద్యార్థులు తమ కరవాలాలను అవనతంగా ధరించారు

బాబా ఖరక్ సింగ్ కుటుంబీకులు పార్టులు అర్పించడానికై రేపు ఇక్కడ జరిగే సంతాప సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తారని తెలుస్తున్నది

సింగపూర్ లో నౌకా కార్మికుల సమ్మె

సింగపూర్, అక్టోబర్ 7 (పి.టి ఐ)

సిస్థితి గతులను మెరుగు పరచాలని పదవీ విరమణానంతరం సౌకర్యాలను కల్పించాలని కోరుతూ పెక్కుమంది భారతీయులతో సహా బ్రిటిష్ నౌకాశ్రయంలోని 11 వేల మంది పనివారు నేడు సమ్మె చేశారు

ఈ సమ్మె సమర్థవంతంగా పాటిస్తున్నదని కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఫెర్నాండెస్ అన్నారు.

పశ్చిమ హైదరాబాదు పాథమిక భూమి తనఖా బ్యాంకు ఎన్నికలు

హైదరాబాదు, అక్టోబర్ 7 (ఎ ఎస్.ఎస్.)

ఇటీవల జరిగిన వల్లిమ హైదరాబాదుకుచెందిన ప్రాథమిక భూమి తనఖా బ్యాంకు సర్వసభ్య సమావేశాలలో బ్యాంకు అధ్యక్షులుగా శ్రీ కె. కేశవరావు పక్షగ్రీవంగా ఎన్నికైనారు ఉపాధ్యక్షులు శ్రీ పి. రామిరెడ్డి కోశాధికారి శ్రీ ఎల్. కె వెంకట్రావు సభ్యులు శ్రీయుతులు కె. కృష్ణారెడ్డి (తిరిగి) లోకేశ్వరరావు (పత్రికుపూర్) శ్రీ రాంరెడ్డి (బాకారం) కృష్ణా రెడ్డి (టిట్యూల్) శ్యామల శ్రీనివాసరెడ్డి (టంగుటూరు) జి. రంగయ్య (మోతాడీ)

సుచేతా కృపలానికి స్వల్పప్రమాదం

విశ్రాంతితీసుకొనవలసినదని డాక్టర్లసలహా

లక్నో, అక్టోబర్ 7 (పి. టి ఐ.)

కొద్దిరోజులక్రితం స్వల్ప ప్రమాదం సంభవించి శ్రీమతి సుచేతా కృపలానీ వెన్నెముక దెబ్బతిన కారణంగా ఆమె పూర్తిగా విశ్రాంతి తీసుకోమని డాక్టర్ సలహా ఇచ్చారు.

జవాన్లకు అత్యావసర కమిషన్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 7

రెగ్యులర్ సైన్యంలోనూ, లేదా ప్రాంతీయ సేవలోగానీ ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులను వారు ప్రభుత్వానికే గురిపెట్టిన విశ్వవిద్యాలయంలోగానీ లేదా విద్యా మండలిలోగానీ ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణులై వుంటే, సైన్యంలో అత్యవసర కమిషన్లను మంజూరు చేస్తారు ఇంతవరకు జరుగుతున్నటుగా వారు రాంక్ తో కనీసం ఇన్ని సంవత్సరాలు పనిచేసి ఉండాలనే నిబంధన లేదు.

ప్రస్తుతం సేవచేస్తూ ఉండి మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన ఉద్యోగులను వారు కనీసం కొన్ని సంవత్సరాలైనా సేవచేసి ఉంటేచేతప్ప, ఈ అత్యవసర కమిషన్ను మంజూరు చేయటానికి యోచించరు

నౌకాదళం, విమాన దళంలోని సిబ్బంది (ప్రస్తుతం సేవచేస్తున్నవారు) సైన్యంలో ఈ అత్యవసర కమిషన్లను పొందాలంటే వారు కనీసం ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులై వుండాలి కాబట్టి రాకులలో కొంతకాలం సేవచేసివుండాలనే నిబంధన వీరికి వర్తించదు

మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులై వుండి నౌకాదళంలోనూ, విమాన దళంలోనూ సేవచేస్తున్న వారికి సైన్యంలో అత్యవసర కమిషన్ మంజూరుచేయరు.

దక్షిణ వియత్నామ్‌కు అమెరికా సహాయం పూర్తిగా స్తంభన

సైగాన్, అక్టోబర్ 7 (రాయిటర్)

వియత్నామ్‌కు అమెరికా ఆర్థిక సహాయం అచరణలో పూర్తిగా స్తంభించిపోయినదని ఇక్కడి అమెరికన్ అధికారులు అన్నారు అయితే దానికి కారణ మేమిటో వారు చెప్పలేక పోయారు.

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై యేటా 4.5 కోట్ల వ్యయం

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ఎ. సి. వెల్లడి

ఏలూరు, అక్టోబర్ 7 (పి.టి ఐ)

ఇప్పటినుంచి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పై యేటా ప్రభుత్వం నాలుగున్నరకోట్ల రూపాయలు ఖర్చుచేయడానికి నిర్ణయించినటు రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఇక్కడ అన్నారు.

గత శుక్రవారంనాడు ఇక్కడ తుంబూరు ఆనకట్ట ఎడమకాలువను పరిశీలిస్తూ శ్రీ సుబ్బారెడ్డి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులే ఒకటి రెండు సంవత్సరాలలో అధికోత్పత్తిని సాధించడానికి తోడ్పడతాయి గనుక ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నదనిచెప్పారు.

నైవేలీ థెర్మల్ కేంద్ర విస్తరణకు ప్లానింగ్ కమిషన్ ఆమోదం

నైవేలి, అక్టోబర్ 7 (పి టి ఐ)

బాల్య ప్రజాలికలో నైవేలీ థెర్మల్ విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాన్ని విస్తరించడానికి ప్లానింగ్ కమిషన్ ఆమోదించినదని ఇక్కడి అధికారులు తెలిపారు. ఈ విస్తరణవల్ల 600 మెగావాట్ల విద్యుచ్ఛక్తి దీనిలో ఉత్పత్తి అవుతుంది. రాష్ట్ర సహకారంతో ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నవిషయం పాఠకులకు విదితమే.

గ్రామగ్రామాన గాంధీ జయంత్యుత్సవాలు

సిద్దిపేట

స్థానిక హైయ్యర్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. శ్రీరాములు అధ్యక్షతన గాంధీ జయంత్యుత్సవం జరిగింది ఉదయం రామ్ ధున్ భజన జేసికి విద్యార్థులు సూత్రయజ్ఞము నిర్వహించారు. శ్రీ బాలయ్య శ్రీ పద్మారావు గాంధీజీ జీవిత విశేషాలు గురించి ఉపన్యసించారు. శ్రీయుతులు వి. నరసింహాచార్యులు, పద్మారావు, ఖాన్ సాహెబ్ భగవద్గీత, బైబిలు ఖురాన్ పరివులను పఠించారు పాయంకాలము జేసిక్ పాఠశాల పోస్టులలో బహిరంగసభ పాంప్రతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేలకొండపల్లి

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బాపూజీ జయంతిరోజు ఉదయం ఒక గంటసేపు పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు

పతాకావిష్కరణ తరువాత బహిరంగ సభ జరిగింది విద్యార్థులు ఉపాధ్యాయులు పలువురు, బాపూజీ జీవిత విశేషాలను గూర్చి ప్రసంగించుచూ ఆదర్శ భారతీయ వ్యక్తిత్వానికి నిదర్శనంగా ఆయన ప్రపంచ చరిత్రలో ఒక ధృవతారయై నిలచారని కొనియాడారు.

ఆర్. రంగరావు విశిష్టాద్వైతం లోని భక్తి మార్గాన్ని గూర్చి సోదాహరణంగా ప్రసంగించారు. విద్యార్థులకు, బాపూజీ చిత్రరచన యందు పోటీ నిర్వహించారు.

మహబూబాబాద్

స్థానిక బాపూజీ గ్రంథాలయములో జాతిపిత పూజ్యబాపూజీ జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ వి యస్. గుప్తా అధ్యక్షత వహించారు. శ్రీ వి వెంకటయ్య గుప్తా ప్రార్థన జరిపారు. జిల్లా సర్వోదయ వాయకుడు డాక్టర్ వి గోపాలరావు "గాంధీజీ సర్వోదయం" గురించి, శ్రీ అప్పే వెంకటామయ్య "ప్రజాస్వామ్యం గాంధీజీ" గురించి సంస్కృతాంధ్ర పండితుడు శ్రీ మోహన్ రావు "విశ్వమానవాళికి గాంధీజీ సేవ"ను గురించి శ్రీ అబ్దుల్ సత్తార్ "ప్రేమ-గాంధీజీ" అనే అంశంపై ప్రసంగించారు.

శ్రీ నరసింహా చార్యులు, శ్రీ కన్నెకంటి శ్రీనివాసరావు, శ్రీ యాదగిరి కూడా గాంధీజీ గురించి ప్రసంగించారు ఉపకార్యదర్శి శ్రీ కొడవరపు పురుషోత్తం వందన సమర్పణలతో సమావేశం ముగిసింది.

గంపలగూడెం

కృష్ణాజిల్లా గంపలగూడెం బాలచిత్ర గ్రంథాలయంలో అక్టోబర్ 2వ తేదీని గాంధీజీ జన్మదినోత్సవము జరుపబడింది. ఉదయం స్థానిక పాఠశాలల ఉపాధ్యాయుల సహాయముచే బాలబాలికలు గాంధీజీ చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగింపు జరిపారు.

గ్రంథాలయములో స్థానిక గ్రంథాలయాధ్యక్షుడు శ్రీ రేగళ్ళ కుప్పారెడ్డి జండా పతిష్ఠాపన చేశారు శ్రీ చారుగుండ్ల వెంకటేశ్వర్లు గాంధీమహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ ఊటుకూరి సత్యనారాయణ, శ్రీ వడమూడి నరసింహారావు శ్రీ కొడుపు సింహారావు. శ్రీ పినిశెట్టి రామస్తులు, స్థానిక విద్యాసంస్థల ఉపాధ్యాయులు, బాల బాలికలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

వక్తలు గాంధీజీ జీవిత విశేషములను గురించి ప్రసంగించారు, బాల బాలికలు "వందేమాతరం" "జనగణమన" జాతీయగీతాలాపనచేశారు. పతాకవందనం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి.

సిద్దిపేట

స్థానిక సెకండరీ పాఠశాల ఆవరణలో మెడికల్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోపాలకృష్ణారావు అధ్యక్షతన గాంధీ జయంతి జరిగింది. మొదట విద్యార్థులూ ఉపాధ్యాయులూ సూత్రయజ్ఞం జరిపారు. తరువాత ప్రత్యేక ప్రార్థనలు భజన చేశారు.

శ్రీ ఉమాపతి పద్మశాలీయ, మాట్లాడుతూ "గాంధీ ఆధ్యాత్మిక శక్తి ద్వారానే ప్రపంచాన్ని జయించగలిగామని, ఈ రోజు దేశానికి అలాంటి శక్తి అత్యంత శ్రేయోదాయకం కాగలదనీ చెప్పి, కొన్ని శ్లోకములను వినిపించారు. శ్రీ జాన్, బైబిలునుండి గాంధీకి ప్రియమైన కొన్ని ఘట్టములను పఠించారు. శ్రీ బల్వంతసింగ్, గ్రంథపాఠశాల సుండి కొన్ని ప్రార్థనలను వినిపించి, పరమేశ్వరుని సర్వ వ్యాపకత్వమును గురించి ఉపన్యసించారు. శ్రీ పాడిక్ మొయియుద్దీన్ ఖురాన్ నుండి కొన్ని భాగములను వినిపించారు. శ్రీ వారాయణాచార్యులు, శ్రీ మెట్టుగూడు శర్మ గీతాపాఠశ్రవణము, ఈశ్వరరూపమును గురించి ఉపన్యసించారు.

బాలబాలికలు గీతా, బైబిలు ఖురానుల పఠన పోటీలు జరుపబడెను.

పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల అర్హతలు

ప్రమాణ స్వీకారం తప్పనిసరి

న్యూఢిల్లీ, అక్టోబర్ 7

భారతరాజ్యాంగ చట్టం 1969 వ సంవత్సరపు 16వ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో పార్లమెంటులో, లేదా ఏదైనా రాష్ట్ర శాసనసభలో, ఏదైనా ఒకస్థానం భర్తీ చేసేందుకు ఎన్నుకోబడే వ్యక్తి భారత రాజ్యాంగ చట్టంనట్ట పూర్తి విశ్వాసం భక్తిశ్రద్ధలు కలిగి ఉండగలనని, భారత సార్వభౌమాధికారాన్నీ దేశ సమగ్రతనూ కాపాడతానని ప్రమాణ స్వీకారం చెయ్యగలనని ఇతర విషయాలతోపాటు ఎన్నికల సంఘం అధికారం ఇచ్చిన ఉద్యోగి నిముఖాన ప్రమాణం చేసేవే తప్ప అప్పుడు గా పరిగణించడానికి వీలేదని ఎన్నికల సంఘం నిన్న పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

రిటర్నింగ్ ఆఫీసరు సమక్షంలో ఇటువంటి ప్రమాణం చెయ్యాలనీ, రిటర్నింగ్ ఆఫీసర్లందరికీ ఎన్నికల సంఘం ఇందుకు అధికారం ఇచ్చిందనీ ఈవేళ జారీ అయిన రెండు ప్రకటనలలో తెలియ చేయబడింది

స్కూల్ ఫైనల్ పరీక్ష తేదీలలో మార్పుఉండదు

హైదరాబాదు, అక్టోబర్ 7

ఈసారి దీపావళిపండుగను కొందరు అక్టోబరులోనూ మరికొందరు నవంబరు నెలలోనూ జరుపుకొనవ సంకల్పించారు. అక్టోబరులో పండుగ చేసుకొనే వారికొరకు ఈ నెల 16 17 తేదీలను ఎచ్చిక సెలవు దినాలుగా పేర్కొంటూ ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో ఈ నెల 15 నుండి ప్రారంభమయ్యే పస్లి మెట్రిక్ పరీక్షలు ఎస్, ఎస్. ఎల్. సి. హయ్యర్ సెకండరీ, మల్టీపర్పస్ పరీక్షల నిర్వహణ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రకటించిన ఈ ఎచ్చిక సెలవులవల్ల అంతరాయ మేమీ ఉండదని లోగడ ప్రకటించిన ప్రైమెటిళ్ళ వారం ఈ నెల 16, 17 తేదీలలో పరీక్షలు జరుగుతాయని వీటికి హాజరయ్యే విద్యార్థులకు తెలియచేస్తూ ప్రభుత్వ పరీక్షల కమిషనరీ కార్యాలయం నుండి ఒక ప్రకటన వెలువడింది.

పద్మనాభన్ ప్రభృతులకు జరిమానాచెల్లించే గడువు పొడిగింపు

హైదరాబాదు అక్టోబర్ 7(ఎ.ఎస్.ఎస్)

ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసులో శ్రీయుతులు ఇ.వి. పద్మనాభన్, అహ్మద్ మొహియుద్దీన్, వి. వెంకటయ్యలకు జేరత్నానిబంధనల క్రింద విధించిన జరిమానాలను చెల్లించడానికి లోగడ ఇచ్చిన గడువును ఈనెల 16వ తేదీవరకు పొడిగిస్తూనగర ఆరవ మెట్రోపాలిటన్ శ్రీ వి.రామరాయణరెడ్డి నేడు ఉత్తర్వులిచ్చారు. ఈముగ్గురికి కోర్టు లేచేవరకు శిక్ష వరుసగా రూ 1000లు, 2000లు, రూ 4000 అ జరిమానా విధిస్తూ ఆయన తీర్పు చెప్పారు

సుచేతా కృపలానీ ప్రకటన పట్ల అధిష్ఠాన వర్గం అభ్యంతరం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (పి టి ఐ)

తమ మంత్రివర్గ సభ్యులను నిర్ణయించుకోవడంలో తమకు స్వేచ్ఛ నివ్వడం లేదటూ యు పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ నిన్న లక్నోలో చేసిన ప్రకటన తీవ్రమైన విషయంగా అధిష్ఠాన వర్గం భావిస్తున్నది

అధిష్ఠాన వర్గ ప్రతినిధి ఒకరు ఇదే నిజంగానే తీవ్రమైన విషయ అన్నారు ఆమె అందరిపై నింద మోపినది అధిష్ఠాన వర్గంపైనా లెజిస్లేచర్ పార్టీలో ప్రతికూల వర్గంపైన కూడా

ఈ విషయాన్ని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ముందు లేవదీసే ప్రయత్నాలపట కూడా ఆ ప్రతినిధి అందోళన వ్యక్తపరిచారు. అదే జరిగితే పరిస్థితి మరింత క్లిష్టమవుతుందన్నారు.

ఇదరు మాజీముఖ్యులు శ్రీ తిలీ జహీర్, శ్రీ గోవింద్ సాహా నేడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని తమ రాష్ట్రంలోని పరిస్థితిని వివరించారు. శ్రీ సాహా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నంజప్పయ్యను శ్రీమతి ఇందిరా గాంధీని కూడా కలిశారు.

తమ వర్గానికి తగు ప్రాతినిధ్యం ఇవ్వని పక్షంలో శ్రీమతి కృపలానీ ఆమె ముఖ్య మంత్రిత్వాన్ని బలపరచిన పక్షం సభ్యులతో మాత్రమే మంత్రివర్గాన్ని ఏర్పరచుకొనడానికి తనకు శాసన సహచరులకుగాని ఎటువంటి అభ్యంతరం ఉండదని శ్రీ కమలాపతి త్రిపాఠీ బుధవారకే ప్రకటించారు.

యు పి సమస్య పై కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు 9వ తేదీనాడు సమావేశమైనప్పుడు చర్చ జరపవలసున్నది

అధిష్ఠానవర్గం తో చర్చలకు శ్రీమతి కృపలానీ రేపు ఇక్కడికి వస్తున్నారు. తర్వాత త్రిపాఠీ కూడా అధిష్ఠాన వర్గం పిలిపించవచ్చు.

పాటిల్ ప్రసంగం

శామరాజ్ పథకం అమలులో సాధించిన అభివృద్ధిపై కూడా అధిష్ఠాన వర్గం చర్చ జరుపుతుంది ఈ సందర్భంలో కొందరు సభ్యులు పాటిల్ కలకత్తా ప్రసంగాన్ని గురించి ప్రస్తావించవచ్చు పని తెలుస్తున్నది ఇందుకుగాను పాటిల్ ప్రసంగ వార్తలను పత్రికలలో నుండి కత్తిరించి ఎ. ఐ. సి సి సచివాలయం నిర్ధంగా ఉంచినది కొందరు సభ్యులు శ్రీ పాటిల్ ప్రసంగం పట్ల తీవ్రదృక్పథాన్ని అవలంబిస్తున్నట్టు తెలుస్తున్నది ఇద్దరు అయన ప్రసంగం కాలాన్ని వివిధ వార్తలనన్నిటినీ బాగా తనిఖీ చేశారు కూడా.

కార్యక్రమ కేటాయింపు

శామరాజ్ పథకం క్రింద పదవీ త్యాగాలు చేసిన సభ్యులకు కార్యక్రమాన్ని నిర్ణయించే విషయం కూడా పార్లమెంటరీ బోర్డు పరిశీలిస్తుంది.

అదే రోజున సమావేశమవుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మాతన కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికకు తేదీ నిర్ణయిస్తుంది. సంస్థకు సంబంధించిన కొన్ని ఇతర విషయాలను పరిశీలిస్తుంది.

ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్య ప్రదేశ్ లలో తప్పక్కిన అన్ని రాష్ట్రాలలో పార్టీ ఎన్నికలు పి. సి. సి స్థాయి వరకు పూర్తయినాయి. కొత్తగా ఎన్నికైన సభ్యులు మాతన కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు. మాతన కాంగ్రెస్ అధ్యక్షులు వచ్చే జనవరిలో ఒరిస్సాలో జరిగే మహాసభలో పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal, A.M.E., Editor: Gora Sastry.

గుంటూరు మునిసిపల్ ఎన్నికలు: పార్టీ ప్రాతిపదికపై పోటీ చేయరాదని కాంగ్రెస్ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 7(ఎ.ఎస్.ఎస్)

గుంటూరు మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసు తరపున అభ్యర్థులను నిలబెట్టరాదని ప్రదేశ్ కాంగ్రెస్ సివిల్ బోర్డు నేడు ఇక్కడ నిర్ణయించినది.

నేడు ఇక్కడ జరిగిన సివిల్ బోర్డు సమావేశానికి శ్రీ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

గాంధీ అనుపతిలో చికిత్సపొందుతున్న కారణంగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేటి సమావేశానికిహాజరు కాలేకపోయినారు.

గత మూడేళ్ళుగా గుంటూరులో ఎన్నికయిన మున్సిపల్ కౌన్సిల్ లేదు.

మున్సిపల్ ఎన్నికల. అభ్యర్థుల నిర్ణయం విషయంపై జిల్లా కార్యవర్గ సమావేశానికి శ్రీయుతులు చొక్కారావు, సీలం సిద్దారెడ్డి పరిశీలకులుగా హాజరయినారు.

పెక్కు వార్డులకు పట్టణ కమిటీ, జిల్లా కాంగ్రెసు కమిటీలు పక్షగ్రీవంగా అభ్యర్థులను సిఫార్సు చేసినందువల్ల గుంటూరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు తరపున అభ్యర్థులను నిలబెట్టరాదని ప్రదేశ్ కాంగ్రెస్ సివిల్ బోర్డు అభ్యర్థి తోటి నిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది.

అయితే వ్యక్తిగత హోదాలో కాంగ్రెసు వారు ఈ ఎన్నికలలో పాల్గొనడానికి అనుమతించడం జరుగుతుందని తెలుస్తున్నది.

గుంటూరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు విషయం అభిమతమని శ్రీ చొక్కారావు తన అభిప్రాయం ప్రకటించారు. ఐదు వార్డులకు అభ్యర్థులను నిర్ణయించడంలోనే అభిప్రాయభేదాలువచ్చాయి.

ప్రదేశ్ కాంగ్రెసు సివిల్ బోర్డుఆమోదించేఅభ్యర్థులను బలపరుస్తామని 70మంది దరఖాస్తుదారులు శ్రీ చొక్కారావుకు హామీఇచ్చినట్టు తెలుస్తున్నది

కానీ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశానంతరం అభిప్రాయభేదాలు పొడమాపి ఒకరిపై ఒకరు కరపత్రాలు వంచిపెట్టుకోవడం దాకా పరిస్థితి వచ్చినందువల్ల గుంటూరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ తరపున అభ్యర్థులను నిలబెట్టరాదని ప్రదేశ్ కాంగ్రెస్ సివిల్ బోర్డు అమ్మతితో నిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది.

శ్రీ త్యాగరాజ

'నౌకా చరిత్రం'

(సంగీత నృత్యనాటిక)

కుమారి కమల, ఆమె బృందం

(రాధ, వాసంతి, లక్ష్మి, చంద్ర, నీల)

కృష్ణుడు, గోపికల కథగల చక్కటి సంగీత నృత్య ప్రదర్శన

నిర్వహణ :

కమల

ప్రసిద్ధ నర్తకి లయకు, సుప్రసిద్ధ సంగీత దర్శకుని శాలానికి చక్కటి సమ్మేళనం

హైదరాబాదు

అక్టోబరు 13, 14తేదీలలో సాయంకాలం 6 30 గంటలకు

రవీంద్రభారతిలో ప్రదర్శి చబడును

రేట్లు రూ. 10. 5. 3. 2

టిక్కెట్లు రవీంద్రభారతివద్ద ఉదయం 11 గం. ను డి సాయంకాలం 6 గం. వరకు అమ్మబడును

ని